@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మీ వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
శనివారం 14 నవంబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

మీ వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు,
మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



ప్రపంచ దేశాల చూపు బ్రహ్మోస్‌పైనే!

- ఫిలిప్పీన్స్, వియత్నాం బాటలో మరిన్ని దేశాలు..
- క్షిపణుల కొనుగోలుకు ఆసక్తి
- ఆపరేషన్ సిందూర్‌తో పెరిగిన అంతర్జాతీయ డిమాండ్..
- ప్రభుత్వ అనుమతుల కోసం ఎదురుచూపులు



భవిష్యత్ సాంకేతికతపై ప్రత్యేక దృష్టి



- పెట్టుబడుల వెల్లువ.. 303 ఒప్పందాలు!
- రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడులు.. 3.48 లక్షల ఉద్యోగాలు
- ఘనంగా ముగిసిన విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సు
- 2024 జూన్ నుంచి రూ.32.49 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు
- ఎంఓయూల అమలుపై ఏటా ఆడిట్ నివేదికలు: సీఎం చంద్రబాబు
- అమరావతిని క్వాంటం కంప్యూటర్ల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటన

విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ఘనంగా ముగిసింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మొత్తం 303 ఒప్పందాల ద్వారా రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడులు, 3,48,309 ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రతిపాదనలు వచ్చినట్లు వెల్లడించారు. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రానికి వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల విలువ రూ.32.49 లక్షల కోట్లకు చేరిందని తెలిపారు. సదస్సు ముగింపు కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. విశాఖ పెట్టుబడుల - మిగతా 3లో



బంగాళాఖాతంలో మరో తుపాను ఏర్పడితే.. పేరు ఇదే.. 'అక్వాన్'!

- బంగాళాఖాతంలో ఈ నెల 18 నాటికి తుపాను ఏర్పడే అవకాశం
- తుపానుగా మారితే ఇరాన్ ప్రతిపాదించిన 'అక్వాన్' పేరు ఖరారు
- దక్షిణ అండమాన్ సముద్రంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

పోర్టుల అనుసంధానంతో ఏపీ అభివృద్ధికి కొత్త ఊతం!

- రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యాల విస్తరణకు పలు కారిదార్లు: నితిన్ గడ్కరీ
- పోర్టులను అనుసంధానిస్తూ రహదారుల నిర్మాణం
- రాయ్‌పూర్--విశాఖ కారిదార్ 96 శాతం పూర్తి
- అమరావతి చుట్టూ 192 కి.మీ. రింగ్‌రోడ్డు ప్రతిపాదన
- బెంగళూరు-విజయవాడ కారిదార్‌తో 110 కి.మీ. దూరం తగ్గింపు

విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు అభివృద్ధిలో పోర్టులు కీలక పాత్ర పోషించనున్నాయని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. పోర్టులను జాతీయ రహదారులతో అనుసంధానించడం ద్వారా ఎగుమతులు, దిగుమతులకు అవసరమైన రవాణా సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు రెండో రోజు ఆయన పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా ఏపీని ఇతర రాష్ట్రాలతో అనుసంధానించే రహదారులు, గ్రీన్‌ఫీల్డ్ కారిదార్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోందని - మిగతా 3లో

శాస్త్రీయ అభివృద్ధికి మైసూరు రాజకుటుంబం కృషి



- విజ్ఞానం.. ఆధ్యాత్మికత.. భారతీయ సంస్కృతిలో రెండూ విడదీయలేనివి!
- సైన్స్, స్పిరిచ్యువాలిటీ కలిసే ముందుకు సాగుతాయి..
- చంద్రయాన్-3తో అంతరిక్ష రంగంలో సత్తా చాటాం
- మైసూరులో దేశంలోనే తొలి ఎల్ఈడీ డోమ్ ప్లానిటోరియం ప్రారంభం..
- 100 కి.మీ. మెట్రో నెట్‌వర్క్ క్లబ్‌లో బెంగళూరు



'ఆపరేషన్ సిందూర్' ప్రైవేటు భద్రతా సిబ్బంది ప్రాధాన్యాన్ని చాటింది

- మాజీ ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది
- దేశంలో కోటి మందికి పైగా ఈ రంగంలో పనిచేస్తున్నారన్న ద్వివేది
- వారి అనుభవానికి గుర్తింపు, నైపుణ్యాలకు ధ్రువీకరణ కల్పించాలని సూచన
- పోలీసు, అగ్నిమాపక విభాగాలతో సమన్వయం పెంచాలని వ్యాఖ్య
- వివిధ సంస్థలు సమన్వయంతో పనిచేయడం వల్లే రక్షణ సాధ్యమైందని వెల్లడి
- భౌతిక ప్రపంచంతో పాటు డిజిటల్ రంగం, ప్రజల ఆలోచనా విధానాల్లోనూ సంఘర్షణలు జరుగుతున్నాయని ద్వివేది

డేటా సెంటర్లకు భారీ పెట్టుబడులు

- విశాఖకు పెట్టుబడుల వరద.. రూ.1.05 లక్షల కోట్ల ఒప్పందాలు!
- లోకేశ్ సమక్షంలో 24 కంపెనీలతో ఎంఓయూలు
- 75,055 మందికి ఉద్యోగావకాశాలు
- డేటా సెంటర్లు, సెమీకండక్టర్లు, ఏరోస్పేస్, హెల్త్‌కేర్ రంగాలకు భారీ పెట్టుబడులు
- ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు ప్రణాళిక
- 31 స్టార్టప్‌లకు తొలి విడతగా రూ.2.11 కోట్ల ఆర్థిక సాయం



విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ 31వ భాగస్వామ్య సదస్సులో రెండో రోజు భారీ ఒప్పందాలు కుదిరాయి. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో 24 కంపెనీలతో ప్రభుత్వం రూ.1,05,634 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలు (ఎంఓయూలు) చేసుకుంది. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో అదనంగా 75,055 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయని వెల్లడించారు. ఏరోస్పేస్, ఐటీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, సెమీకండక్టర్లు, వైద్య ఆరోగ్య రంగం, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పెట్టుబడులకు పారిశ్రామిక సంస్థలు ఆసక్తి చూపాయి. రెండో రోజు ఒప్పందాల్లో డేటా సెంటర్ల రంగం - మిగతా 3లో



పెట్టుబడుల ఆకర్షణలో రాష్ట్రం ముందంజ

- ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్
- విభజన గాయాలను అధిగమించి అభివృద్ధిలో ఏపీ దూకుడు!
- 2024 జూన్ నుంచి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడం అసాధారణ విజయం
- యువతలో నైపుణ్యాలు పెంచాలి.. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి
- ఒప్పందాలు కార్యరూపం దాల్చినప్పుడే నిజమైన అభివృద్ధి

భారత్‌కు ఇంకా సంపూర్ణ ఆహార భద్రత లేదు!

- వంటనూనెల కోసం విదేశీ దిగుమతులపైనే ఆధారం.. ఏటా 17 మిలియన్ టన్నుల దిగుమతి
- అంతర్జాతీయ ధరల హెచ్చుతగ్గులతో దేశీయ మార్కెట్‌పై ప్రభావం..
- ఆహార ఉత్పత్తుల స్వయం సమృద్ధిపై నీతి ఆయోగ్ ఆందోళన



శాస్త్రీయ అభివృద్ధికి మైసూరు రాజకుటుంబం కృషి

మైసూరు: భారతదేశంలో విజ్ఞాన శాస్త్రం, ఆధ్యాత్మికత ఎప్పుడూ కలిసికట్టుగానే ముందుకు సాగుతాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేని ప్రాచీన కాలంలోనే భారతీయులు విశ్వ రహస్యాలను అధ్యయనం చేశారని, గ్రహాల కదలికలను నిశితంగా పరిశీలించి ఖగోళ శాస్త్రంలో విశేష పరిజ్ఞానాన్ని సంపాదించారని పేర్కొన్నారు. నేటి భారతీయ యువత ఆస్ట్రోఫిజిక్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోందని కొనియాడారు. కర్ణాటక పర్యటనలో భాగంగా శుక్రవారం మైసూరులోని చాముండి కొండల దిగువన ఉన్న మైసూరు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో దేశంలోనే తొలి ఎల్ఈడీ డోమ్ ప్లానిటోరియం 'కాస్మోస్ మైసూరు'ను ప్రధాని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ శాస్త్రీయ వారసత్వం, అంతరిక్ష రంగంలో సాధిస్తున్న విజయాలను వివరించారు.

భారతదేశంలో విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి మైసూరు రాజకుటుంబం అందించిన సేవలను ప్రధాని ప్రత్యేకంగా ప్రశంసించారు. మైసూరు విశ్వవిద్యాలయ స్థాపనతో పాటు బెంగళూరులోని ప్రతిష్ఠాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ) ఏర్పాటుకు భూమిని విరాళంగా అందించడం ద్వారా దేశంలో శాస్త్రీయ పరిశోధనలకు బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. విద్య, పరిశోధన రంగాల్లో వారు చూపిన దూరదృష్టి భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

చంద్రయాన్-3తో ప్రపంచానికి భారత సత్తా

అంతరిక్ష పరిశోధనల్లో భారత్ సాధించిన విజయాలను మోదీ ప్రస్తావించారు. చంద్రయాన్-3 ప్రయోగం ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువ ప్రాంతంలో విజయవంతంగా ల్యాండింగ్ చేసిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందని తెలిపారు. భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు. అంతరిక్ష పరిశోధనల్లో భారత యువ శాస్త్రవేత్తలు, పరిశోధకులు



మరిన్ని విజయాలు సాధించే దిశగా ముందుకు సాగుతున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. "భారతదేశంలో ఆధ్యాత్మికత, విజ్ఞాన శాస్త్రం ఎప్పుడూ కలిసే నడుస్తాయి. ఆధునిక పరికరాలు అందుబాటులో లేని కాలంలోనే మన పూర్వీకులు విశ్వాన్ని, గ్రహాల కదలికలను నిశితంగా అధ్యయనం చేశారు. విశ్వంలోని అనేక రహస్యాలను ఛేదించేందుకు సంక్లిష్టమైన గణిత లెక్కలను సైతం ఎంతో సులభంగా పూర్తి చేశారు."

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

కాస్మోస్ మైసూరు ప్రత్యేకతలు ఇవే!

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ నిర్మించిన కాస్మోస్ మైసూరు ప్లానిటోరియం ఖగోళ విజ్ఞానానికి సరికొత్త వేదికగా నిలవనుంది. సంప్రదాయ ప్లానిటోరియంలకు భిన్నంగా ఇందులో ప్రొజెక్టర్లకు బదులుగా అత్యాధునిక ఎల్ఈడీ సాంకేతికతను వినియోగించారు.

- 15 మీటర్ల వెడల్పుతో ప్రత్యేకంగా వంపు తిరిగిన డోమ్‌ను నిర్మించారు.
- డోమ్‌పై సుమారు 6,150 ప్యానెల్స్‌ను ఏర్పాటు చేశారు.
- వీటిలో మొత్తం 4.2 కోట్ల వ్యక్తిగత ఎల్ఈడీలను అమర్చారు.
- ఎల్ఈడీలను రియల్‌టైమ్‌లో నియంత్రించే సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చారు.
- నక్షత్రాలు, గ్రహాలు, గెలాక్సీలు, విశ్వానికి సంబంధించిన దృశ్యాలను అత్యంత స్పష్టంగా వీక్షించే అవకాశం కల్పించారు.

ఈ ప్లానిటోరియం విద్యార్థులు, పరిశోధకులు, సాధారణ ప్రజల్లో ఖగోళ శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు విద్య, పరిశోధన, శిక్షణకు కేంద్రంగా ఉపయోగపడనుంది. కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

100 కిలోమీటర్ల మెట్రో నెట్‌వర్క్ క్లబ్‌లో బెంగళూరు

కర్ణాటక పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బెంగళూరు నమ్మ మెట్రో పింక్ లైన్‌ను కూడా ప్రారంభించారు. మెట్రో రైలు విస్తరణ కేవలం రవాణా ప్రాజెక్టు మాత్రమే కాదని, నగర ప్రజలకు సౌకర్యవంతమైన, వేగవంతమైన ప్రయాణాన్ని అందించే కీలకమైన మౌలిక సదుపాయమని పేర్కొన్నారు. దిల్లీ-ఎన్‌సీఆర్, ముంబయి మెట్రోపాలిటన్ ప్రాంతాల తర్వాత 100 కిలోమీటర్లకు పైగా మెట్రో నెట్‌వర్క్ కలిగిన మూడో నగరంగా బెంగళూరు నిలిచిందని తెలిపారు. కొత్త మెట్రో మార్గంతో నగరంలోని విద్యాసంస్థలు, ఐటీ కంపెనీలు, వ్యాపార, వాణిజ్య కేంద్రాలకు రవాణా అనుసంధానం మరింత మెరుగుపడుతుందని వివరించారు.

రైల్వే రంగంలోనూ ఆధునికీకరణ

దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులను ప్రధాని ఈ సందర్భంగా ప్రస్తావించారు. వందే భారత్ రైళ్లు, అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి ద్వారా ఆధునిక రవాణా వ్యవస్థను నిర్మిస్తున్నామని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కర్ణాటకలోని చామరాజనగర్, చిక్కమగళూరు సహా 60కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. మొత్తంగా విజ్ఞాన శాస్త్రం, ఆధ్యాత్మిక వారసత్వం, ఆధునిక సాంకేతికత, రవాణా మౌలిక సదుపాయాల అభివృద్ధిని సమన్వయం చేస్తూ భారత్‌ను ప్రపంచస్థాయి ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

ప్రపంచ దేశాల చూపు బ్రహ్మోస్‌పైనే!

హైదరాబాద్: భారత రక్షణ రంగానికి గర్వకారణమైన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణికి అంతర్జాతీయంగా డిమాండ్ పెరుగుతోంది. ఇప్పటికే ఫిలిప్పీన్స్ బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థను కొనుగోలు చేయగా, తాజాగా వియత్నాంతోనూ భారత్ ఒప్పందం కుదుర్చుకుంది. వీటితో పాటు ఆగ్నేయాసియాకు చెందిన మరికొన్ని దేశాలు కూడా ఈ క్షిపణి వ్యవస్థను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఆయా దేశాలతో చర్చలు సానుకూలంగా సాగుతున్నాయని, కేంద్ర ప్రభుత్వ అధికారిక అనుమతులు లభించిన వెంటనే కొత్త ఎగుమతి ఒప్పందాలు ఖరారయ్యే అవకాశం ఉందని బ్రహ్మోస్ ఏరోస్పేస్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ జైతీర్థ్ ఆర్. జోషి వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మోస్ ఎగుమతులు, క్షిపణి పనితీరుపై పలు కీలక విషయాలు వివరించారు.

ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచవ్యాప్త గుర్తింపు

ఆపరేషన్ సిందూర్ తర్వాత బ్రహ్మోస్ క్షిపణి సామర్థ్యంపై అంతర్జాతీయంగా ఆసక్తి మరింత పెరిగిందని జైతీర్థ్ జోషి తెలిపారు. ఈ ఆపరేషన్‌లో వినియోగించిన కొన్ని క్షిపణులు 10 నుంచి 20 ఏళ్ల క్రితం తయారైనవని వెల్లడించారు. ఇన్నేళ్ల పాటు నిల్వ ఉంచినప్పటికీ, అవసరమైన సమయంలో అవి సమర్థవంతంగా పనిచేయడం వాటి నాణ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. క్షిపణుల దీర్ఘకాలిక పనితీరును నిర్ధారించడంలో నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ (చీణు) విధానం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఈ పరీక్షల ద్వారా క్షిపణులకు ఎలాంటి నష్టం కలిగించకుండానే వాటి అంతర్గత పరిస్థితిని అంచనా వేయవచ్చని తెలిపారు.

అసలు ఎన్‌డీటీ పరీక్ష అంటే ఏమిటి?

నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ అంటే ఎలాంటి పరికరాన్ని లేదా దాని భాగాలను ధ్వంసం చేయకుండా, వాటి నాణ్యత, దృఢత్వం, పనితీరును పరిశీలించే పరీక్షా విధానం. ముఖ్యంగా రక్షణ, విమానయాన, అంతరిక్ష పరిశోధన రంగాల్లో దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది.

- లోపాల గుర్తింపు: పరికరాలను విడదీయకుండానే అంతర్గత లోపాలను గుర్తించవచ్చు.
- నాణ్యత పరిశీలన: లోహ భాగాలు, నిర్మాణాల్లో పగుళ్లు, బలహీనతలను గుర్తించవచ్చు.



- దీర్ఘకాలిక భద్రత: ఏళ్ల తరబడి నిల్వ ఉంచిన పరికరాల పరిస్థితిని అంచనా వేయవచ్చు.
- పనితీరు నిర్ధారణ: అవసరమైన సమయంలో వినియోగానికి అనువుగా ఉన్నాయో లేదో పరీక్షించవచ్చు.

క్షిపణులు, యుద్ధ విమానాలు వంటి అత్యాధునిక రక్షణ పరికరాలను దీర్ఘకాలం నిల్వ ఉంచాల్సి ఉంటుంది. అలాంటి సందర్భాల్లో ఎన్‌డీటీ పరీక్షలు వాటి విశ్వసనీయతను అంచనా వేయడానికి ఉపయోగపడతాయి.

బ్రహ్మోస్ క్షిపణి ప్రత్యేకతలివే!

భారత్‌కు చెందిన రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ), రష్యాకు చెందిన ఎన్‌పీఓ మషినోస్ట్రోయెనియా సంయుక్తంగా బ్రహ్మోస్ క్షిపణిని అభివృద్ధి చేశాయి. రెండు దశల్లో పనిచేసే ఈ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి అత్యంత వేగంతో లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం కలిగి ఉంది.

- వేగం: సుమారు మాక్ 2.8 వేగంతో ప్రయాణించగలదు.
- ఇంజిన్: సాలిడ్ ప్రొపెల్లెంట్ బూస్టర్, లిక్విడ్ ఫ్యూయెల్ రామ్‌జెట్ ఇంజిన్‌తో పనిచేస్తుంది.
- సాంకేతికత: అత్యాధునిక మార్గదర్శక వ్యవస్థతో నిర్దేశిత లక్ష్యాలను ఛేదించగలదు.
- వినియోగం: భూమి, సముద్రం, గగనతలం నుంచి ప్రయోగించే వివిధ రూపాల్లో అందుబాటులో ఉంది.
- ప్రత్యేకత: అధిక వేగం, తక్కువ ప్రతిస్పందన సమయం దీని ప్రధాన బలాలు.

భారత రక్షణ ఎగుమతులకు కొత్త అవకాశాలు

ప్రపంచ దేశాలు భారత రక్షణ ఉత్పత్తులపై ఆసక్తి చూపుతుండటం దేశీయ రక్షణ పరిశ్రమకు సానుకూల పరిణామంగా భావిస్తున్నారు. ముఖ్యంగా బ్రహ్మోస్ వంటి అత్యాధునిక క్షిపణి వ్యవస్థలకు విదేశీ మార్కెట్లలో ఆదరణ పెరగడం భారత్‌కు వ్యూహాత్మకంగానూ, ఆర్థికంగానూ ప్రయోజనకరంగా మారనుంది. ఫిలిప్పీన్స్, వియత్నాం తర్వాత మరిన్ని దేశాలతో ఎగుమతి ఒప్పందాలు కుదిరితే భారత రక్షణ ఉత్పత్తుల అంతర్జాతీయ స్థాయి మరింత పెరిగే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ అనుమతులు, కొనసాగుతున్న చర్చల ఫలితాలపై తదుపరి ఒప్పందాల భవిష్యత్తు ఆధారపడి ఉంది.

బంగాళాఖాతంలో మరో తుపాను ఏర్పడితే.. పేరు ఇదే.. 'అక్వాన్'!

బంగాళాఖాతంలో మరో తుపాను ముంచుకొచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకవేళ వాతావరణ పరిస్థితులు అనుకూలించి ఈ వ్యవస్థ బలపడి తుపానుగా మారితే, దానికి 'అక్వాన్' అని నామకరణం చేయనున్నారు. అంతర్జాతీయ తుపానుల నామకరణ నిబంధనల ప్రకారం ఈ పేరును ఇరాన్ దేశం సూచించింది. 'అక్వాన్' అంటే ఇరాన్ పురాణాల ప్రకారం 'దుష్ట మనస్సు' అనే అర్థం వస్తుంది. ఇది ప్రస్తుత సీజన్‌లో బంగాళాఖాతంలో ఏర్పడే మూడో తుపానుగా రికార్డు కానుంది. ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ వెల్లడించిన వివరాల ప్రకారం... దక్షిణ అండమాన్ సముద్రం, దాని పరిసర ఆగ్నేయ బంగాళాఖాతంలో నేడు (నవంబర్ 13న) అల్పపీడనం ఏర్పడింది. ఇది నవంబర్ 14 నాటికి తీవ్ర అల్పపీడనంగా మారి, నవంబర్ 15 నాటికి వాయుగుండంగా బలపడనుంది. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు, ఇతర వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే నవంబర్ 18 నాటికి మధ్య బంగాళాఖాతంలో ఇది తీవ్రరూపం దాల్చి తుపానుగా మారే అవకాశాలు ఉన్నాయి. గత రెండు తుపానులతో పోలిస్తే ఈ వ్యవస్థ మార్గం భిన్నంగా ఉండేలా కనిపిస్తోంది. తాజా అంచనాల ప్రకారం ఈ తుపాను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తీరాలకు దూరంగా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. సముద్రంలోనే దిశ మార్చుకుని (రీ-కర్వ్ అయి) ఉత్తర దిశగా పయనించే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకవేళ ఉత్తర దిశగా



సాగితే పశ్చిమ బెంగాల్ లేదా బంగ్లాదేశ్ తీరాలపై దీని ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. శనివారం నాటికి ఇది వాయుగుండంగా మారిన తర్వాత దీని గమనం, తీరం దాటే ప్రాంతంపై మరింత స్పష్టత వచ్చే వీలుంది. మరోవైపు అమరావతి వాతావరణ కేంద్రం విడుదల చేసిన వివరాల ప్రకారం... ఈ వాతావరణ మార్పుల ప్రభావంతో అండమాన్ సముద్రంలో నవంబర్ 14, 15 తేదీల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో, గరిష్ఠంగా 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో నవంబర్ 14, 16 తేదీల్లో, నైరుతి బంగాళాఖాతంలో నవంబర్ 15 నుంచి 17 వరకు గంటకు 45 నుంచి 55 కిలోమీటర్ల, గరిష్ఠంగా 65 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీయవచ్చని అధికారులు హెచ్చరించారు. అయితే, ప్రస్తుతం వ్యవస్థ ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని, తుపానుగా రూపాంతరం చెందుతుందా లేదా అనే విషయాన్ని ఇప్పుడే నిర్ధారించలేమని భారత వాతావరణ విభాగం (xవీణ) అధికారులు స్పష్టం చేశారు. పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని, ప్రజలు అధికారిక సమాచారాన్ని గమనిస్తూ ఉండాలని సూచించారు.

భారత్‌కు ఇంకా సంపూర్ణ ఆహార భద్రత లేదు!

న్యూఢిల్లీ: వ్యవసాయ రంగంలో భారత్ గణనీయమైన ప్రగతి సాధిస్తున్నప్పటికీ, ఆహార ఉత్పత్తుల సరఫరా విషయంలో ఇంకా సంపూర్ణ స్వయం సమృద్ధిని సాధించలేదని నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ అశోక్ కుమార్ లాహిరి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా వంటనూనెల అవసరాల కోసం విదేశీ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడటం దేశ ఆహార భద్రతకు సవాలుగా మారుతోందని పేర్కొన్నారు. భారత్ ప్రపంచంలోనే అత్యధికంగా వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్న దేశమని గుర్తుచేశారు. శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, ఆహార ఉత్పత్తుల విషయంలో దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు.

వంటనూనెల దిగుమతులకే రూ.లక్షల కోట్ల వ్యయం

దేశీయంగా వంటనూనెల వినియోగం భారీగా ఉండటంతో అవసరాల్లో సగానికి పైగా దిగుమతుల ద్వారానే సమకూర్చుకోవాల్సి వస్తోందని లాహిరి తెలిపారు. ఏటా సుమారు 17 మిలియన్ మెట్రిక్ టన్నుల వంటనూనెలను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, ఇందుకోసం దాదాపు 20 బిలియన్ అమెరికన్ డాలర్లు వెచ్చిస్తున్నామని వెల్లడించారు. దేశీయంగా నూనెగింజల సాగు, ఉత్పత్తి పెంచాల్సిన అవసరాన్ని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు.

పప్పుధాన్యాల వినియోగంలో భారత్‌దే అగ్రస్థానం

పప్పుధాన్యాల ఉత్పత్తి, వినియోగంలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉందని అశోక్ కుమార్ లాహిరి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వినియోగించే పప్పుధాన్యాల్లో దాదాపు నాలుగో వంతు భారత్‌లోనే వినియోగమవుతోందని పేర్కొన్నారు. దేశంలో ఏటా సుమారు 25 నుంచి 27 మిలియన్ టన్నుల పప్పుధాన్యాలను వినియోగిస్తున్నట్లు వివరించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే వ్యవసాయ రంగంలోనూ సమగ్ర అభివృద్ధి సాధించాలని, అందులో భాగంగా 'వికసిత్ కృషి'కి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆహార ఉత్పత్తుల విషయంలో దేశం పూర్తిస్థాయి భద్రత సాధించిందా? అనే ప్రశ్నకు ప్రస్తుత పరిస్థితుల్లో లేదనే సమాధానం వస్తుందని వ్యాఖ్యానించారు.

విదేశాల నుంచి దిగుమతులపైనే ఆధారం

భారత్ పలు రకాల పప్పుధాన్యాలు, వంటనూనెల కోసం వివిధ దేశాలపై ఆధారపడుతోందని లాహిరి వివరించారు.

- శనగలు: ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకుంటున్నాం.
- మసూర్ పప్పు: ఆస్ట్రేలియా, కెనడా నుంచి సరఫరా అవుతోంది.
- ఇతర పప్పుధాన్యాలు: మయన్మార్, ఆఫ్రికా, రష్యా నుంచి దిగుమతి అవుతున్నాయి.
- వంటనూనెలు: ఇండోనేషియా, మలేషియా, అర్జెంటీనా, బ్రెజిల్ తదితర దేశాల నుంచి వస్తున్నాయి.

దేశీయ అవసరాల కోసం విదేశాల నుంచి దిగుమతులు చేసుకోవడంలో తప్పేమీ లేదని, అయితే వాటిపై అతిగా ఆధారపడటం దీర్ఘకాలంలో సమస్యలకు దారితీయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

అంతర్జాతీయ సంక్షోభాలు వస్తే ధరల భారం

ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, వాణిజ్య ఆంక్షలు, వాతావరణ మార్పులు, రవాణా సమస్యలు వంటి పరిణామాలు అంతర్జాతీయ ఆహార సరఫరా వ్యవస్థను ప్రభావితం చేసే అవకాశం ఉందని లాహిరి హెచ్చరించారు. దిగుమతి చేసుకునే దేశాల్లో ఉత్పత్తి తగ్గినా, అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఒక్కసారిగా పెరిగినా భారత్‌పై దాని ప్రభావం తప్పదని పేర్కొన్నారు. ముఖ్యంగా వంటనూనెలు, పప్పుధాన్యాల ధరలు పెరిగితే దేశీయ మార్కెట్లో వినియోగదారులపై అదనపు భారం పడే ప్రమాదం ఉందన్నారు. సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే ఆహార భద్రతకు సవాళ్లు ఎదురవుతాయని వివరించారు.

స్వయం సమృద్ధి దిశగా వ్యవసాయానికి ప్రోత్సాహం అవసరం

దేశీయంగా నూనెగింజలు, పప్పుధాన్యాల సాగును విస్తరించడం, రైతులకు మెరుగైన విత్తనాలు, ఆధునిక సాగు పద్ధతులు అందించడం కీలకమని వ్యవసాయ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దిగుబడులను పెంచడంతో పాటు పంటల నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ సదుపాయాలను మెరుగుపరిస్తే దిగుమతులపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గించవచ్చు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న భారత్‌కు ఆహార భద్రత కూడా అత్యంత కీలకం. ఆహార ఉత్పత్తుల విషయంలో స్వయం సమృద్ధి సాధించినప్పుడే అంతర్జాతీయ పరిణామాలతో సంబంధం లేకుండా దేశీయ సరఫరా వ్యవస్థను స్థిరంగా ఉంచడం సాధ్యమవుతుంది.

'ఆపరేషన్ సిందూర్' ప్రైవేటు భద్రతా సిబ్బంది ప్రాధాన్యాన్ని చాటింది



దేశ రక్షణలో ప్రైవేటు భద్రతా సిబ్బంది కీలక పాత్ర పోషించాల్సిన అవసరాన్ని ఆపరేషన్ సిందూర్ నిరూపించిందని మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. వీరిలో ఎక్కువ మంది మాజీ సైనికులేనని, భవిష్యత్తులో జరిగే యుద్ధాల్లో సైన్యం, పోలీసు బలగాలతో పాటు వీరి పాత్ర కూడా అంతే ముఖ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఢిల్లీలో శుక్రవారం సెంట్రల్ అసోసియేషన్ ఆఫ్ ప్రైవేట్ సెక్యూరిటీ ఇండస్ట్రీ (క్యాప్సీ) నిర్వహించిన 21వ వార్షిక భద్రతా నాయకత్వ సదస్సులో ఆయన మాట్లాడారు. దేశంలో కోటి మందికి పైగా ప్రైవేటు భద్రతా సిబ్బంది 35 వేలకుపైగా సంస్థల్లో పనిచేస్తున్నారని ద్వివేది తెలిపారు. సాధారణ ప్రజలకు భద్రత అంటే ముందుగా కనిపించేది సైన్యం, పోలీసుల కంటే అపార్ట్‌మెంట్ గేటు వద్ద, బ్యాంకు ప్రవేశ ద్వారం వద్ద, ఆసుపత్రుల వద్ద విధులు నిర్వహించే సిబ్బందేనని చెప్పారు. విద్యుత్ కేంద్రాలు, బొగ్గు గనులు, పరిశ్రమలు, డేటా సెంటర్లు, ఓడరేవుల వంటి కీలక రంగాల్లోనూ వీరు భద్రత కల్పిస్తున్నారని వివరించారు. దేశ భద్రత కేవలం నియంత్రణ రేఖ వద్దే నిర్ణయం కాదని, అర్ధరాత్రి విద్యుత్ కేంద్రం గేటు వద్ద కూడా అంతే కీలకమని వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌లో డ్రోన్లను అడ్డుకోవడంలో ఏ ఒక్క ఆయుధమో, సంస్థో పనిచేయలేదని ద్వివేది గుర్తుచేశారు. ఒక సంస్థ సెన్సర్లు, మరో సంస్థ జామర్లు, ఇంకొక సంస్థ తుపాకులు సమన్వయంతో పనిచేయడం వల్లే రక్షణ సాధ్యమైందన్నారు. అంతర్గత భద్రతలోనూ ఇలాంటి సమన్వయం అవసరమని చెప్పారు. ప్రైవేటు భద్రతా సిబ్బంది స్థానిక పోలీస్ స్టేషన్ల అధికారులతో సంబంధాలు ఏర్పరచుకోవాలని, అగ్నిమాపక, పౌర రక్షణ విభాగాలతో కలిసి కసరత్తులు నిర్వహించాలని సూచించారు. గార్డులు అందించే సమాచారాన్ని కూడా అధికారులు తీవ్రంగా పరిగణించాలని అన్నారు.

ప్రస్తుతం సంఘర్షణలు భౌతిక ప్రపంచంతో పాటు డిజిటల్ రంగం, ప్రజల ఆలోచనా విధానాల్లోనూ జరుగుతున్నాయని ద్వివేది హెచ్చరించారు. వదంతులు, తీవ్రవాద భావజాలానికి లోనైన వ్యక్తులు, సంస్థల్లోని సమాచార భద్రతా లోపాలు కూడా ముప్పుగా మారవచ్చని పేర్కొన్నారు. శిక్షణ పొందిన, సమన్వయంతో పనిచేసే కోటి మంది భద్రతా సిబ్బంది దేశానికి వ్యూహాత్మక బలమని, గుర్తింపు, శిక్షణ లేకపోతే అదే బలహీనతగా మారుతుందని అన్నారు.

అనుభవానికి గుర్తింపు.. నైపుణ్యాలకు ధ్రువీకరణ

15 ఏళ్ల అనుభవం ఉన్న భద్రతా సిబ్బందికి అగ్నిప్రమాదాలు, జనసమూహాల నియంత్రణ, దొంగతనాలు, వైద్య అత్యవసర పరిస్థితులను ఎదుర్కొన్న అనుభవం ఉన్నప్పటికీ, పత్రాల్లో నైపుణ్యం లేని వారిగా పేర్కొనడం అన్యాయమని ద్వివేది అన్నారు. మాజీ సైనికుల గత అనుభవానికి గుర్తింపు ఇవ్వడంతో పాటు, వారి సామర్థ్యాలకు అధికారిక ధ్రువీకరణ కల్పించడంపై సదస్సు దృష్టి పెట్టిందని వివరించారు.

గార్డింగ్ ఆఫీసర్ కార్యక్రమం ద్వారా భద్రతా సిబ్బందికి కొత్త హోదా కల్పించే ప్రయత్నాన్ని ఆయన ప్రస్తావించారు. దీనికి సెప్టెంబరులో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) లభించినట్లు తనకు తెలిసిందన్నారు. శిక్షణ, అంచనా, ధ్రువీకరణ కోసం రాష్ట్రీయ రక్షా యూనివర్సిటీతో క్యాప్సీ కుదుర్చుకున్న ఒప్పందాన్ని అభినందించారు. అయితే కొత్త హోదా కేవలం పేరుకే పరిమితం కాకుండా, ధ్రువీకరించిన నైపుణ్యం, స్పష్టమైన బాధ్యతలు, గార్డు స్థాయి నుంచి సూపర్‌వైజర్, మేనేజర్ స్థాయికి ఎదిగే అవకాశాలు ఉండాలని సూచించారు. ప్రైవేటు భద్రతా సంస్థల నియంత్రణ చట్టం (పీఎస్ఏఆర్ఏ) కింద లైసెన్సుల జారీ ప్రక్రియను మరింత సరళంగా, వేగంగా మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

భవిష్యత్ సాంకేతికతపై ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

సదస్సుతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ప్రాంతీయ సదస్సులను కలిపి మొత్తం 303 ఒప్పందాలు కుదిరాయని చంద్రబాబు వివరించారు. వీటి ద్వారా రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడులు, 3.48 లక్షల ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనల్లో 526 ప్రాజెక్టులకు భూమి, ప్రోత్సాహకాల ఆమోదం ఇచ్చినట్లు చెప్పారు. వీటి ద్వారా రూ.17.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 12.9 లక్షల ఉద్యోగ అవకాశాలు ఏర్పడనున్నాయని వెల్లడించారు. మరో 303 ప్రాజెక్టులు నిర్మాణ దశకు చేరుకున్నాయని, వీటి ద్వారా రూ.7.30 లక్షల కోట్ల పెట్టుబడులు, 7.7 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు ఐదు దేశాలు, దేశంలోని ఆరు నగరాల్లో మొత్తం 11 రోడ్‌షోలు నిర్వహించినట్లు తెలిపారు.

రాష్ట్రంలోని ప్రాంతీయ ప్రత్యేకతలు, అందుబాటులో ఉన్న వనరులకు అనుగుణంగా పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. కృత్రిమ మేధ (ఏఐ), డేటా సెంటర్లు, క్వాంటమ్ టెక్నాలజీ, రక్షణ రంగం, ఎలక్ట్రానిక్స్, సముద్రాధారిత పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కియా సంస్థ పెనుకొండ ప్లాంటు ఉత్పత్తి సామర్థ్యాన్ని మరో రెండు లక్షల వాహనాలకు పెంచేందుకు రూ.18,878 కోట్ల పెట్టుబడి పెట్టనుందని, దీని ద్వారా 12 వేల ఉద్యోగాలు లభించనున్నాయని వెల్లడించారు.

ఎంఓయూల అమలుపై పారదర్శకత

పెట్టుబడుల ఒప్పందాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి ఎంఓయూ ఎంతవరకు కార్యరూపం దాల్చిందనే వివరాలను ఏటా ఆడిట్ నివేదిక ద్వారా వెల్లడిస్తామని ప్రకటించారు. గతంలో పెట్టుబడుల ఒప్పందాలు అమలులోకి రావడంలో సమస్యలు ఉండేవని, ఇప్పుడు ప్రతి ప్రాజెక్టును నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు.



స్వీయ ధ్రువీకరణతోనే పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించేలా సంస్కరణలు తీసుకొచ్చామని వివరించారు. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించేందుకు ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకొస్తున్నామని, దీనిని కేంద్రం ఆమోదానికి పంపనున్నట్లు తెలిపారు. ఎస్క్రో ఖాతా విధానాన్ని కూడా అమల్లోకి తెచ్చినట్లు వెల్లడించారు.

వ్యవసాయం, ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం

వ్యవసాయ రంగం రాష్ట్రానికి ప్రధాన ప్రాధాన్యత అని చంద్రబాబు పేర్కొన్నారు. అగ్రి ప్రాసెసింగ్ రంగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించడంతో పాటు రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. రైతులకు మేలు చేసేందుకు ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మొండలేజ్ సంస్థతో కలిసి కోకో మిషన్ ఏర్పాటు చేస్తున్నామని, అరకు కాఫీ ఉత్పత్తిని పెంచడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో దాని బ్రాండ్‌ను ప్రోత్సహించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెప్పారు. ఎంఎస్ఎంఈలను భారీ పరిశ్రమలతో అనుసంధానించి చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం అందించడంతో పాటు కామన్ ఫెసిలిటీ సెంటర్లను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

ప్రతి ప్రాంతానికీ సాగునీరు

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రోడ్డు, రైలు, విమాన, జల మార్గాల అనుసంధానాన్ని పెంచి లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేస్తామన్నారు. పోలవరం నిర్మాణం, నదుల అనుసంధానం, రూ.35 వేల కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టుల పూర్తి ప్రభుత్వ ప్రాధాన్యతలని వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ప్రతి ప్రాంతానికి సాగునీరు అందేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. యువతలోని నైపుణ్యాలను గుర్తించేందుకు స్కిల్ సెన్సస్ నిర్వహించి, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందిస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయాల నుంచి ఐటీఐలు, పాలిటెక్నిక్‌ల వరకు నైపుణ్యాభివృద్ధి వ్యవస్థను అనుసంధానిస్తామని వివరించారు. డ్వాక్రా ఉత్పత్తులకు ప్రత్యేక బ్రాండ్ తీసుకొచ్చామని, భూములు పొందినప్పటికీ పరిశ్రమలు స్థాపించని సంస్థలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకి అమరావతి

అమరావతిని క్వాంటమ్ కంప్యూటర్ల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. ఇక్కడ తయారైన క్వాంటమ్ కంప్యూటర్లను అంతర్జాతీయ మార్కెట్‌కు ఎగుమతి చేసే స్థాయికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. అంతరిక్షం నుంచి విద్యుత్ ఉత్పత్తి, ఉపగ్రహాల్లో డేటా సెంటర్ల ఏర్పాటుపైనా అధ్యయనాలు జరుగుతున్నాయని వెల్లడించారు. కొత్త సాంకేతికతను అర్థం చేసుకుని భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.

విశాఖను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దుతాం

విశాఖపట్నంలో ఐటీ, పర్యాటక రంగాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. వివిధ దేశాలకు అనుసంధానించే సబ్‌సీ కేబుళ్ల ఏర్పాటుతో డిజిటల్ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. నగరంలో మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే భాగస్వామ్య సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులను అరకు లోయకు తీసుకెళ్లి రాష్ట్ర పర్యాటక విశేషాలను పరిచయం చేస్తామని వెల్లడించారు.

డేటా సెంటర్లకు భారీ పెట్టుబడులు

-మొదటిపేజీ తరువాయి

ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పంచశీల్ రియాల్టీ సంస్థ రాష్ట్రంలో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుకు రూ.37 వేల కోట్ల పెట్టుబడితో ముందుకొచ్చింది. ఏఎం-ఏఐ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.31,387 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి ఒప్పందం చేసుకుంది. వారీ ఎనర్జీస్ రూ.10 వేల కోట్లు, క్లీన్‌మాక్స్ ఎన్విరో ఎనర్జీ రూ.8 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి.

ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోందని మంత్రి లోకేశ్ తెలిపారు. భారీ పరిశ్రమలతో పాటు చిన్న పరిశ్రమలను ప్రోత్సహించి బలమైన పారిశ్రామిక వ్యవస్థను అభివృద్ధి చేస్తామని చెప్పారు. సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ ప్రదర్శనను సందర్శించిన ఆయన వివిధ సంస్థల ఉత్పత్తులను పరిశీలించారు. ఏఐ డ్రోన్లు, విద్యా రంగంలో ఉపయోగించే రోబోలు, క్వాంటమ్ పరికరాలు, లిథియం బ్యాటరీల తయారీ, వినియోగం గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. యువ పారిశ్రామికవేత్తలతో మాట్లాడి వారి వ్యాపార ప్రణాళికలు, ఉద్యోగాల కల్పనపై ఆరా తీశారు.

స్టార్టప్‌లకు ఆర్థిక చేయూత

యువతలోని ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు ఏపీ స్టార్టప్ ఎక్స్‌ఛేంజ్ కార్యక్రమం ద్వారా 31 స్టార్టప్‌లకు తొలి విడతగా రూ.2.11 కోట్ల ఆర్థిక సాయం అందించారు. ప్రతిభ కనబరిచిన ఆరు స్టార్టప్‌ల నిర్వాహకులను మంత్రి లోకేశ్ సత్కరించారు. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే యువతకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

డిక్సన్ టెక్నాలజీస్ కొత్త యూనిట్

తిరుపతిలోని ఈఎంసీ-2లో రూ.700 కోట్ల పెట్టుబడితో కొత్త యూనిట్ ఏర్పాటు చేసేందుకు డిక్సన్ టెక్నాలజీస్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. సంస్థ అధ్యక్షుడు పంకజ్ శర్మతో మంత్రి లోకేశ్ సమావేశమై చర్చించారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 2,300 మందికి ఉపాధి లభించనుంది. అలాగే ఆర్‌పీఎస్‌జీ గ్రూప్ ఎండీ శాశ్వత్ గోయెంకాతోనూ లోకేశ్ సమావేశమయ్యారు. క్రీడలు, ఫ్యాషన్, గ్రీన్ ఎనర్జీ, ఐటీ రంగాల్లో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

రక్షణ రంగంలోనూ ఏపీకి అవకాశాలు

సముద్ర భద్రత, రక్షణ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌ను కీలక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలపై సాగర్ డిఫెన్స్ సంస్థ ప్రతినిధులతో మంత్రి చర్చించారు. జువ్వలదిన్నెను మానవరహిత నౌకల తయారీ, ఎగుమతుల కేంద్రంగా తీర్చిదిద్దే ప్రతిపాదనను వివరించారు. రాష్ట్రంలో రక్షణ, విమానయాన రంగాలకు అనుకూలమైన వాతావరణం కల్పించి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

స్థానిక కళలకు ప్రాధాన్యం

స్థానిక చేనేత కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా మంత్రి లోకేశ్ మరోసారి ఆకర్షణీయమైన హ్యాండ్లూమ్ జాకెట్ ధరించారు. తాను ధరించిన జాకెట్ ఏ ప్రాంతానికి చెందినదో గుర్తించాలంటూ సామాజిక మాధ్యమాల ద్వారా నెటిజన్లను కోరారు. స్థానిక చేనేత, హస్తకళలకు ప్రాధాన్యత ఇవ్వాలన్న సందేశాన్ని తన వస్త్రధారణ ద్వారా చాటారు.

పోర్టుల అనుసంధానంతో ఏపీ అభివృద్ధికి కొత్త ఊతం!

-మొదటిపేజీ తరువాయి

వివరించారు. సుదీర్ఘ సముద్రతీరం, అనేక పోర్టులు ఉండటం ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలమైన అంశమని గడ్కరీ పేర్కొన్నారు. విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం వంటి పోర్టులను మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పోర్టుల నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు సరుకుల రవాణా సులభతరం కావాలంటే రహదారుల అనుసంధానం మెరుగుపడాలని అభిప్రాయపడ్డారు. ఎగుమతులు, దిగుమతుల రంగం విస్తరించాలంటే లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించడం ముఖ్యమని తెలిపారు.

రాయ్‌పూర్--విశాఖ కారిడార్ కీలకం

రాయ్‌పూర్--విశాఖ కారిడార్ నిర్మాణం సుమారు 96 శాతం పూర్తయిందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరుస్తుందని చెప్పారు. సరుకు రవాణా వేగవంతం కావడంతో పాటు పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలకు ఈ కారిడార్ దోహదపడుతుందని వివరించారు. దేశంలోని ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో ఇదొకటిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

బెంగళూరు--విజయవాడ కారిడార్‌తో దూరం తగ్గింపు

బెంగళూరు--విజయవాడ కారిడార్ వల్ల ప్రయాణ దూరం



సుమారు 110 కిలోమీటర్లు తగ్గిందని గడ్కరీ తెలిపారు. బెంగళూరు--చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే వచ్చే జనవరి నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని చెప్పారు. ఈ రహదారి అందుబాటులోకి వస్తే కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య రవాణా మరింత సులభమవుతుందని వివరించారు. ఖరగ్‌పూర్--అమరావతి కారిడార్ కూడా అందుబాటులోకి వస్తే రాష్ట్రానికి అదనపు ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు.

అమరావతి చుట్టూ 192 కి.మీ. రింగ్‌రోడ్డు

అమరావతి చుట్టూ 192 కిలోమీటర్ల పొడవైన ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణ ప్రతిపాదన ఉందని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టు కేంద్ర కేబినెట్ ఆమోదం పొందే దిశగా ఉందని తెలిపారు. విశాఖ--మచిలీపట్నం కారిడార్ కూడా ఏపీ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. ఉత్తర, దక్షిణ భారత రాష్ట్రాలను అనుసంధానించేందుకు పలు రహదారి కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు.

పరిశ్రమలు, వాణిజ్యానికి రవాణా బలం

హైవేలు, గ్రీన్‌ఫీల్డ్ కారిడార్లు, పోర్టుల అనుసంధానం సమగ్రంగా అభివృద్ధి చెందితే రాష్ట్రంలో పరిశ్రమలు, వాణిజ్య కార్యకలాపాలకు మరింత అవకాశం ఏర్పడుతుందని గడ్కరీ అభిప్రాయపడ్డారు. రవాణా సమయం, ఖర్చు తగ్గడం ద్వారా పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. మౌలిక సదుపాయాల విస్తరణతో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక కార్యకలాపాలకు కొత్త అవకాశాలు ఏర్పడతాయని వివరించారు.

పెట్టుబడుల ఆకర్షణలో రాష్ట్రం ముందంజ



విశాఖపట్నం: విభజనతో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రశంసించారు. విశాఖపట్నంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సీఐఐ అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 2024 జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రం రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం అసాధారణ విజయమని పేర్కొన్నారు. పోర్టులు, విమానాశ్రయాలు, ఎలక్ట్రానిక్స్, అంతరిక్షం, రక్షణ, పర్యాటక రంగాల్లో ఏపీ పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎదుగుతోందని తెలిపారు.

పెట్టుబడిదారుల విశ్వాసం పెరిగింది

రాష్ట్రానికి చంద్రబాబు వంటి విజనరీ నాయకత్వం ఉండటం అభివృద్ధికి దోహదపడుతోందని ఉపరాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. సుదీర్ఘ సముద్రతీరం, పోర్టులు, మౌలిక సదుపాయాలు ఏపీకి ప్రత్యేక బలమని చెప్పారు. పెట్టుబడిదారులను ఆకర్షించడంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందన్నారు. కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని ప్రశంసించారు. వచ్చే ఏడాది సదస్సుకు కూడా పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడే ఆహ్వానించడం ఆయన ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.

యువతలో నైపుణ్యాలు పెంచాలి

వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా స్వర్ణాంధ్ర దిశగా రాష్ట్రం ముందుకు సాగాలని రాధాకృష్ణన్ ఆకాంక్షించారు. భవిష్యత్తులో కృత్రిమ మేధ (ఏఐ) వంటి అధునాతన సాంకేతికత అభివృద్ధికి ప్రధాన చోదకశక్తిగా నిలుస్తుందని చెప్పారు. పాలన, పౌర సేవల్లోనూ సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని పెంచాలని సూచించారు. అంతర్జాతీయ పోటీని తట్టుకునేలా తయారీ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం అందించాలని పిలుపునిచ్చారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ కల్పించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.

ఒప్పందాలు కార్యరూపం దాల్చాలి

ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యారంగం, ఆవిష్కర్తలు సమన్వయంతో పనిచేసినప్పుడే దేశ ఆర్థిక శక్తి మరింత బలోపేతమవుతుందని ఉపరాష్ట్రపతి అన్నారు. పెట్టుబడుల ఒప్పందాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. 'కలిసి పనిచేద్దాం.. కలిసి ఎదుగుదాం.. సంపదను పంచుకుందాం' అంటూ పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లుగా భారత్ సుస్థిర అభివృద్ధి సాధిస్తోందని, ప్రపంచ దేశాల పెట్టుబడిదారులు భారత్ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు.

తొమ్మిదోసారి సదస్సు విజయవంతం

విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సును తొమ్మిదోసారి విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. గత రెండున్నరేళ్లలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు రావడం శుభపరిణామమని, వీటి ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సదస్సుతో ఆంధ్రప్రదేశ్‌పై దేశవిదేశీ పారిశ్రామికవేత్తలకు ఉన్న విశ్వాసం మరోసారి వెల్లడైందన్నారు. రెండు రోజుల సదస్సులో ఆసియా నుంచి ఆఫ్రికా వరకు వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారని గవర్నర్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు, విశాఖ స్టీల్ ప్లాంట్, తూర్పు కోస్తా రైల్వే జోన్ వంటి కీలక ప్రాజెక్టులు కేంద్ర సహకారంతో ముందుకు సాగుతున్నాయని వివరించారు. సదస్సులో పాల్గొన్న దేశవిదేశీ ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలకు అభినందనలు తెలిపారు.

తారు కొరతకు బ్రేక్.. విదేశీ దిగుమతులకు ఏపీ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్!

అమరావతి: పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల ప్రభావంతో రాష్ట్రంలో రహదారి నిర్మాణ, మరమ్మతు పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. ముడి చమురు ధరలు పెరగడం, బిట్‌మెన్ (తారు) సరఫరా తగ్గడంతో నిర్మాణ వ్యయం గణనీయంగా పెరిగింది. ఫలితంగా పలు ప్రాంతాల్లో రోడ్డు పనులు నిలిచిపోయాయి. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి తారు దిగుమతి చేసుకోవడంతో పాటు, ప్రైవేటు ఏజెన్సీల ద్వారా కూడా కొనుగోలు చేసేందుకు రహదారులు, భవనాల శాఖకు అనుమతి ఇచ్చింది. ఈ వెసులుబాటు వచ్చే ఏడాది మార్చి 31 వరకు లేదా చమురు రంగంలో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు కొనసాగనుంది.

యుద్ధ ప్రభావంతో తారు కొరత

అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు, పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు అంతర్జాతీయ చమురు మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయి. ముడి చమురు సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో ధరలు పెరిగాయి. చమురు శుద్ధి ప్రక్రియలో ఉప ఉత్పత్తిగా లభించే బిట్‌మెన్ సరఫరా కూడా తగ్గింది. హోర్ముజ్ జలసంధి మీదుగా చమురు రవాణాకు ఆటంకాలు ఏర్పడటం ఈ పరిస్థితిని మరింత తీవ్రం చేసింది. రహదారుల నిర్మాణం, మరమ్మతులకు ఉపయోగించే వీజీ-10, వీజీ-30, వీజీ-40 రకాల తారుకు కొరత ఏర్పడింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్ వంటి సంస్థలు కూడా అవసరమైన స్థాయిలో సరఫరా చేయలేని పరిస్థితి నెలకొంది.

గుత్తేదారులపై పెరిగిన భారం

తారు ధరలు పెరగడం, సరఫరా తగ్గడంతో రోడ్డు పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



గతంలో కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం పనులు కొనసాగిస్తే నష్టాలు వస్తాయని భావించి పలువురు గుత్తేదారులు పనులను నిలిపివేశారు. దీంతో రోడ్ల మరమ్మతులు, విస్తరణ పనులు నెమ్మదించాయి. గత ఏడాది రూ.871 కోట్ల విలువైన మరమ్మతు పనులు చేపట్టగా, ఈ ఏడాది 10 వేల కిలోమీటర్ల మేర రూ.3 వేల కోట్లతో చేపట్టాల్సిన పనుల్లో సుమారు 50 శాతమే పూర్తయినట్లు కథనంలో పేర్కొన్నారు.

ప్రైవేటు కొనుగోళ్లకు అనుమతి

యుద్ధ పరిస్థితులు త్వరలోనే సద్దుమణుగుతాయని తొలుత ప్రభుత్వ సంస్థలు ఆశించాయి. అయితే అంతర్జాతీయ పరిస్థితుల్లో మార్పు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాయి. ప్రైవేటు సంస్థలు, విదేశీ సరఫరాదారుల నుంచి తారు కొనుగోలుకు అనుమతి ఇవ్వాలని ఆర్ అండ్ బీ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్, చీఫ్ ఇంజినీర్ల కమిటీ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. పెరిగిన తారు ధరలకు అనుగుణంగా పాత ఒప్పందాల్లోనూ ధరల సర్దుబాటు కల్పించాలని కోరింది. ఈ అంశాన్ని ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ప్రభుత్వం ప్రైవేటు కొనుగోళ్లు, దిగుమతులకు అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది.

మార్చి 31 వరకు వెసులుబాటు

ప్రభుత్వం జారీ చేసిన మెమో ప్రకారం ప్రైవేటు సంస్థల నుంచి తారు సేకరణకు వచ్చే ఏడాది మార్చి 31 వరకు లేదా చమురు రంగంలో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు అనుమతి ఉంటుంది. ధరల సర్దుబాటు 2021లో జారీ చేసిన జీవో 62 ప్రకారమే ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు కథనంలో పేర్కొన్నారు. చమురు సంస్థలు ప్రకటించే ధరలకు అనుగుణంగా కొనుగోళ్లు జరపాలని సూచించింది.

రోడ్డు పనులకు ఊరట

ప్రభుత్వ తాజా నిర్ణయంతో తారు కొరత కారణంగా నిలిచిపోయిన రహదారి మరమ్మతులు, నిర్మాణ పనులు తిరిగి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ప్రైవేటు కొనుగోళ్లు, విదేశీ దిగుమతుల ద్వారా సరఫరా మెరుగుపడితే కాంట్రాక్టర్లకు ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గడంతో పాటు, పెండింగ్ పనుల పురోగతికి మార్గం సుగమం కానుంది. అయితే దిగుమతుల ద్వారా ఎంతమేర తారు అందుబాటులోకి వస్తుంది, ధరల నియంత్రణ ఎలా ఉంటుంది, పనులు ఎప్పటిలోగా పూర్తవుతాయన్నది కీలకంగా మారింది.

ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన వృద్ధురాలి హత్య కేసును ఛేదించి ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ కె రామ కృష్ణ రూరల్ ఎస్ఐ వి వెంకటేశ్వర రావు నిందితుడిని అరెస్ట్ చేసినారు



ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోణంగి గ్రామం, పాత మాలపల్లి, జండా సెంటర్ సమీపంలో నివాసం ఉంటున్న సిగిరెడ్డి మరియమ్మ ఏ కుంటమ్మ, వయస్సు సుమారు 66 సంవత్సరాలు, అనే వృద్ధురాలు హత్యకు గురైన సంఘటనపై ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో జతీ.చీశీ.216/2026 ఖ/ం 194 దీచీూా అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి సదరు కేసు దర్యాప్తులో సెక్షన్ 103(1), 62 =/ఔ 305 (ూ) దీచీూ కు మార్పు చేయడమైనది. ఈ కేసులో నిందితుడైన గూడపాటి అజయ్, తండ్రి కొండల రావు, వయస్సు 25 సంవత్సరాలు, కులం ఎస్సీ మాల, జండా సెంటర్ సమీపంలో, పాత మాలపల్లి, పోణంగి గ్రామం, ఏలూరు మండలం. నివాసి. నిందితుడు బాధితురాలి వద్ద డబ్బులు ఉన్నాయని తెలుసుకుని, వాటిని దొంగిలించాలనే ఉద్దేశంతో ది.21.10.2026 తేదీ అర్ధరాత్రి సుమారు 11.30 గంటల నుండి 12.00 గంటల మధ్యలో ఆమె ఇంట్లోకి ప్రవేశించినట్లు ఆ సమయంలో బాధితురాలు నిద్రలేచి కేకలు వేయడంతో, ఆమె తనను గుర్తించి ఇతరులకు తెలియ చేస్తుందనే భయంతో, ఇంట్లో ఉన్న సిమెంట్ ఇటుక రాయితో ఆమె తలపై పలుమార్లు బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలై ఏలూరు ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుచూ మరణించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

ఈ కేసు దర్యాప్తు అధికారి అయిన ఏలూరు-× టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. రామకృష్ణ విచారణ జరిపి, నేరానికి సంబంధించిన వివరాలను సేకరించి, నిందితుడు గూడపాటి అజయ్‌ను ది.12.11.2026 తేదీన సాయంత్రం 04.30 గంటలకు అరెస్ట్ చేశారు.

ముద్దాయి వివరాలు
గూడపాటి అజయ్, తండ్రి పేరు కొండల రావు, వయస్సు: 25 సంవత్సరాలు, కులం: ఎస్సీ మాల,జండా సెంటర్ సమీపంలో, పాత మాలపల్లి, పోణంగి గ్రామం, ఏలూరు మండలం.

ఈ కేసులో దర్యాప్తు అధికారి ఏలూరు-× టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ - ఖ. రామకృష్ణ
ఏలూరురూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ.వి.వెంకటేశ్వరరావు
ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్,ఏలూరు-× టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది.కేసు దర్యాప్తు లో సహకరించారు .

రథానికి రక్షణ కల్పించలేని స్థితిలో వెంకన్న ఆలయ అధికారులు!

పాలకమండలి కనీస బాధ్యతలు కూడా మరిచిపోయిందా?

మాజీ చైర్‌పర్సన్ దూడల విరీతదేవి తీవ్ర ఆగ్రహం

అమలాపురం, మీ వార్త ప్రతినిధి, నవంబర్, 13
ఇటీవల సంభవించిన ఆర్నబ్ తుఫాను ధాటికి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి రథం పెద్దు పైకప్పు రేకులు ఎగిరిపోయి, ఎదురుగా ఉన్న రహదారిపై పడిపోయాయి. ఈ ఘటన జరిగి 20 రోజులు గడుస్తున్నా ఆ రేకులను తొలగించి భద్రపరిచే దిశగా ఆలయ సిబ్బంది గానీ, సంబంధిత ఆలయ చైర్మన్ గానీ కనీస చర్యలు తీసుకోకపోవడంపై శోచ నియమని వెనకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దూడల వీరితా దేవి మండి పడ్డారు. ఇప్పటికీ ఆ రేకులు పడిన చోటే పడి ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ?రథం ఉండే పెద్దుకు కనీసం కొత్త రేకులు వేయించలేని పరిస్థితిలో దేవస్థానం ఉందా, లేక ఆలయ పాలకమండలి తన కనీస బాధ్యతలను కూడా నిర్వహించలేని స్థితిలో ఉందా అని ఆమె ప్రశ్నించారు. ఆర్నబ్ తుఫాను తర్వాత మురసు తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు సైతం పురాతన రథాన్ని అలాగే ఆరుబయట వదిలేయడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. ?ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న ఈ పురాతన రథాన్ని భద్రంగా సంరక్షించాల్సిన బాధ్యత ఆలయ అధికారులపై ఉందని, ఎండకు ఎండి వానకు తడిస్తే రథంలోని విలువైన కలప దెబ్బతిని భవిష్యత్తులో రథం



పనికిరాకుండా పోయే ప్రమాదం ఉందని ఆమె అన్నారు. ఇది కేవలం ఒక రథానికి సంబంధించిన అంశం మాత్రమే కాదని, భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసానికి, ఆలయ చారిత్రక సంపదకు మరియు దేవస్థానం ఆస్తుల పరిరక్షణకు సంబంధించిన విషయమని పేర్కొన్నారు. ?కాకినాడ నుండి వారానికి ఒక్కరోజు మాత్రమే విధులకు హాజరయ్యే కార్య నిర్వహణాధికారి ఆలయ



చైర్మన్ ఇప్పటికైనా నిద్రమత్తు వీడి తమ బాధ్యతలను గుర్తించాలని దూడల విరీతదేవి డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలను, వెంకన్న ఆస్తులను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే రథం షెడ్డుకు మరమ్మతులు చేయించి, పురాతన రథాన్ని సురక్షితంగా భద్రపరచాలని ఆమె కోరారు.

సాయంత్రం కోర్టుల ఏర్పాటుపై న్యాయవాదుల నిరసన.

ఆలమూరులో కోర్టు విధులు బహిష్కరించిన బార్ అసోసియేషన్ సభ్యులు



ఆలమూరు, నవంబర్ 13(మీ వార్త ప్రతినిధి)
కేంద్ర న్యాయశాఖ అమలు చేయనున్న సాయంత్రం కోర్టుల (ఈవెనింగ్ కోర్టులు) ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదులు శుక్రవారం తమ విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కే. షరీఫ్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకు సాధారణ కోర్టు విధుల్లో పాల్గొన్న తర్వాత, తిరిగి రాత్రి వేళల్లో కోర్టులకు హాజరుకావడం వల్ల న్యాయవాదులపై శారీరకంగా మరియు మానసికంగా తీవ్ర ఒత్తిడి పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సాయంత్రం వేళల్లో కోర్టులు జరిగితే దూర ప్రాంతాల నుంచి వచ్చే కక్షిదారులు, సాక్షులు, ముఖ్యంగా మహిళా న్యాయవాదులు రాత్రి సమయాల్లో తిరిగి ఇళ్లకు చేరుకోవడానికి రవాణా మరియు భద్రతాపరమైన ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదనపు సమయం కోర్టులు నిర్వహించడానికి అవసరమైన సిబ్బంది, భద్రత మరియు ఇతర మౌలిక సదుపాయాలు లేకుండా సాయంత్రం కోర్టులు పెట్టడం సరికాదని పలువురు న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సలాది సత్యనారాయణమూర్తి, గానుగుల శేషారావు, చల్లా సతీష్, ఎస్వీఎస్ఎన్ మూర్తి,నరసింహమూర్తి ఆలమూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అమలాపురం ఆర్టీసీ నుంచి కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక బస్సులు



అమలాపురం, మీ వార్త ప్రతినిధి, నవంబర్,13 ఈనెల నుండి ప్రారంభమయ్యే కార్తీక మాసం సందర్భంగా పంచారామ క్షేత్ర దర్శ నం,శబరిమలై స్పెషల్స్ సర్వీస్లను నడిపేం దుకు ఏపీఎస్ఆర్టీసీ అమలా పురం డిపో నుండి అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీ ఐ.ప్రేమ్ కుమార్, అమలాపురం డిపో మేనేజర్ తెలిపారు. పంచారామ క్షేత్ర స్పెషల్స్ నవం బర్ 15,22,29 మరియు డిసెంబర్ 6వ తేదీలలో ప్రతి ఆదివారం అమలాపురంలో రాత్రి 8 గంటలకు బయ లుదేరి అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షా రామ, సామర్లకోట దర్శనం పూర్త యిన తరువాత మరుసటి రోజు రాత్రి 8 గంటలకు అమలాపురం చేరు కుం టాయి. బస్సుకు సరిపడా భక్తులు ఉండి,కోరితే ఏ రోజైనా బస్సులు నడుపబడును.అలాగే శబరిమలై వెళ్లే అయ్యప్ప భక్తులకు వారు కోరుకున్న చోట నుండి కోరుకున్న క్షేత్రాలకు తీసుకెళ్ళేందుకు 6 రోజులు,7 రోజులు టూర్ ప్రోగ్రాంలతో స్పెషల్ బస్సులు ఇస్తామన్నారు.పంచారామా, శబరిమలై స్పెషల్స్ కోసం 9959225550, రిజర్వేషన్ 9959225576, 7013868687, 7382909620 , 99088 36444నంబర్లను సంప్రదించాలన్నారు.

మచిలీపట్నం చిలకల పూడి యు పి హెచ్ సి పరిధి లో ఫీవర్ సర్వే



మచిలీపట్నం నవంబర్ 13(మీ వార్త ప్రతినిధి) ఈరోజు చిలకలపూడి యు పి హెచ్ సి పరిధిలో కొబ్బరి తోట 1.లో ఫీవర్ సర్వే మరియు డ్రైడే డ్రైడే, పి డి పి ఉవర్క్ యా క్టివిటీస్ చేయటం జరిగింది మరియు ఆయిల్ బాల్స్ వేయటం జరిగింది. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్స్ రాఘవేంద్ర రావు, భట్రాజు సూరిబాబు, హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, ఏ ఎన్ ఎమ్.రత్నా, ఆశ వర్కర్స్ వాణి, పార్వతి పాల్గొన్నారు.

పెడన మండల వైస్ ఎంపీపీ గా కట్టా నాగలక్ష్మి...?



పెడన నవంబర్ 13 (మీ వార్త ప్రతినిధి) పెడన మండల పరిషత్తు ఉపాధ్యక్షురాలుగా కట్టా నాగలక్ష్మి నాగరాజు కి అవకాశాలు ఉన్నాయి. ఆమె పేరు దాదాపు ఖరారు అయింది. కొంకేపూడి సిగ్మెంట్ నుంచి ఆమె భారీ మెజార్టీతో గెలిపించారు. ఎవరూ ఊహించని విధంగా ఎనిమిది వందల అరవై ఓట్ల మెజార్టీ ఆమెకు లభించింది. నాగలక్ష్మి ప్రత్యర్థి అభ్యర్థి సొంత సోదరి కూడా నాగలక్ష్మి కి బహిరంగంగానే హారతులు ఇచ్చి టీడీపీ కి మద్దతు పలకడం విశేషం. ఈ సంఘటన కొంతమంది ఓటర్లను సైతం టిడిపికి అనుకూలంగా ప్రభావితం చేసింది. నాగలక్ష్మి భర్త కుంకేపూడి పిఎసిఎస్ అధ్యక్షునిగా ప్రస్తుతం పని చేస్తున్నారు.కొంకేపూడిలో సొంత అన్న కు ప్రత్యర్థి అయిన నాగ తిరుమల కి పూలు జల్లుతున్న వైసీపీ అభ్యర్థి చెల్లెలు .

సురక్షిత బాల్యం, బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు,



ఆలమూరు, నవంబర్ 13(మీ వార్త ప్రతినిధి) ఆలమూరు మండలంలోని కొత్తూరు, మూలస్థానం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం సురక్షిత బాల్యం, బాలల రక్షణ ఉద్యమం మరియు బాల్యవివాహాల నివారణపై అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. జాతీయ, జిల్లా స్థాయి న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు, ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి ఐ. ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) బూసి విద్యా ప్రసన్న మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను, చట్టపరమైన శిక్షలను వివరించారు.పిల్లల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ముప్పిరి వెంకయ్య, పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శబరిమల యాత్రికుల భద్రతకు సమగ్ర చర్యలు

కేంద్ర మంత్రికి డా. బూరగడ్డ శ్రీనాథ్ వినతి

మచిలీపట్నం, నవంబర్ 13:(మీ వార్త ప్రతినిధి) శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో, యాత్రికుల ప్రాణభద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సమగ్ర మౌలిక సదుపాయాలు, రవాణా, వసతి, విశ్రాంతి మరియు రద్దీ నియంత్రణ వ్యవస్థలను అభివృద్ధి చేయాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్‌కు డా. బూరగడ్డ శ్రీనాథ్ వినతిపత్రం సమర్పించారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా ఫిర్యాదుల పరిష్కార పోర్టల్ ద్వారా 13 నవంబర్ 2026న ఈ వినతిని అధికారికంగా నమోదు చేశారు. గత విషాద ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు,శబరిమల యాత్రలో భక్తుల సంఖ్య ప్రతి సంవత్సరం భారీగా ఉండటంతో, పరిమిత రవాణా మార్గాలు, ఇరుకైన ప్రవేశ ప్రాంతాలు, రైల్వే స్టేషన్లు, రహదారులు, యాత్రా ప్రదేశాల్లో రద్దీ నిర్వహణ ఒక ప్రధాన సవాలుగా మారుతోందని డా. శ్రీనాథ్ పేర్కొన్నారు. 2011 జనవరి 14న మకరవిళక్కు యాత్ర సమయంలో పుల్మేడు వద్ద జరిగిన తొక్కిసలాటలో 102 మంది భక్తులు ప్రాణాలు కోల్పోగా, 100 మందికి పైగా గాయపడిన ఘటనను ప్రస్తావించారు. ఈ దుర్ఘటన దేశవ్యాప్తంగా భక్తులను కలచివేసిందని, ఇటువంటి విషాదాలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. ప్రమాదం జరిగిన తర్వాత సహాయక చర్యలు చేపట్టడం కంటే, ప్రమాదాలకు దారితీసే పరిస్థితులను ముందుగానే గుర్తించి నివారించడమే సమర్థవంతమైన ప్రజా పరిపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. సమగ్ర మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి శబరిమల యాత్రకు వచ్చే భక్తుల సంఖ్యను, యాత్రా మార్గాల్లోని భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక ప్రణాళికతో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.ప్రధానంగా:. యాత్రికుల వసతి: భక్తుల సంఖ్యకు అనుగుణంగా తగిన వసతి, విశ్రాంతి కేంద్రాలను అభివృద్ధి చేయాలి.2. రైల్వే మౌలిక సదుపాయాలు: యాత్రికులు అధికంగా ప్రయాణించే రైల్వే స్టేషన్లలో అదనపు సౌకర్యాలు, ప్రయాణికుల రద్దీ నియంత్రణ ఏర్పాట్లు చేయాలి.. రవాణా అనుసంధానం: రైల్వే స్టేషన్లు, బస్సు కేంద్రాలు, రహదారులు, శబరిమల యాత్రా ప్రాంతాల మధ్య సమర్థవంతమైన రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయాలి.. రద్దీ నియంత్రణ: భక్తుల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు శాస్త్రీయమైన క్రౌడ్ మేనేజ్‌మెంట్ విధానాలను అమలు చేయాలి. అత్యవసర వైద్య సేవలు: ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితులు, ఇతర అత్యవసర సందర్భాల్లో తక్షణ వైద్య సహాయం అందించే వ్యవస్థను బలోపేతం చేయాలి.ప్రాథమిక సౌకర్యాలు: తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి ప్రదేశాలు, సమాచార కేంద్రాలు వంటి అవసరమైన సౌకర్యాలను విస్తరించాలి. 7. విపత్తు నివారణ: రద్దీ పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అత్యవసర తరలింపు మార్గాలు, భద్రతా చర్యలు సిద్ధం చేయాలి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కార్యాచరణ అవసరం,శబరిమల యాత్ర కేవలం కేరళ రాష్ట్రానికి మాత్రమే పరిమితమైనది కాదని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల భక్తుల విశ్వాసంతో ముడిపడి ఉన్న అత్యంత ప్రాధాన్యత కలిగిన ఆధ్యాత్మిక యాత్ర అని డా. శ్రీనాథ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర రైల్వే శాఖతో పాటు కేంద్ర పర్యాటక శాఖ, కేంద్ర హోంశాఖ, కేరళ ప్రభుత్వం, ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు మరియు సంబంధిత ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ప్రతి యాత్రా సీజన్ ప్రారంభానికి ముందే సమగ్ర భద్రతా సమీక్ష నిర్వహించి, భక్తుల రాకపోకలు, రవాణా, వసతి, రద్దీ నియంత్రణ, అత్యవసర స్పందన వంటి అంశాలపై ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, యాత్రికుల సంఖ్యకు అనుగుణంగా దీర్ఘకాలిక మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.దక్షిణ రైల్వే పరిశీలనలో వినతి,డా. బూరగడ్డ శ్రీనాథ్ సమర్పించిన ఈ ప్రజా భద్రతా వినతికి కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌లో మొరాలిటీ/ఈ/2026/0062712 రిజిస్ట్రేషన్ నంబర్ కేటాయించారు. ఈ ఫిర్యాదు రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలో నమోదు కాగా, ప్రస్తుతం దక్షిణ రైల్వే ప్రధాన కార్యాలయం పరిశీలనలో ఉంది. సంబంధిత



అధికారిగా దక్షిణ రైల్వే అదనపు జనరల్ మేనేజర్ శ్రీ విపిన్ కుమార్ పేరు నమోదు చేయబడింది.భక్తుల ప్రాణరక్షణే ప్రధాన లక్ష్యంఈ సందర్భంగా డా. బూరగడ్డ శ్రీనాథ్ మాట్లాడుతూ, శబరిమల యాత్రకు వచ్చే ప్రతి భక్తుడు సురక్షితంగా స్వామివారి దర్శనం చేసుకుని, క్షేమంగా తిరిగి వెళ్లే పరిస్థితులు కల్పించడం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.భక్తుల భద్రతను కేవలం తాత్కాలిక ఏర్పాట్లకే పరిమితం చేయకుండా, శాశ్వత మౌలిక సదుపాయాలు, సమర్థవంతమైన రవాణా వ్యవస్థ, శాస్త్రీయ రద్దీ నిర్వహణతో కూడిన సమగ్ర విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.“ఒక ప్రాణాన్ని కోల్పోయిన తర్వాత స్పందించడం కంటే, ఒక్క ప్రాణం కూడా కోల్పోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యం. శబరిమల యాత్రికుల భద్రతను జాతీయ ప్రాధాన్యత కలిగిన ప్రజా భద్రతా అంశంగా పరిగణించి, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో శాశ్వత పరిష్కారాలు చేపట్టాలి” అని ఆయన విజ్ఞప్తి చేశారు.భక్తుల విశ్వాసానికి తగిన భద్రత కల్పించడం, యాత్రను సురక్షితంగా నిర్వహించడం, భవిష్యత్తులో తొక్కిసలాటలు మరియు నివారించగల ప్రాణనష్టాలను అరికట్టడమే ఈ వినతిపత్రం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని డా. శ్రీనాథ్ స్పష్టం చేశారు.

నవోదయం-2.0 కార్యక్రమంలో భాగంగా బిసి హాస్టల్ విద్యార్థులకు అవగాహన

పాయకరావుపేట, నవంబరు 13 , మీ వార్త ప్రతినిధి,నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని లింగాల కాలనీలో గల బిసి వెల్ఫేర్ బాయ్స్ కాలేజీ హాస్టల్ లోని విద్యార్థులకు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు నాటు సారాయి, గంజాయి రవాణా, వినియోగం, అమ్మకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని యువతకు, ప్రజలకు సారా, గంజాయి సేవించడం వలన కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. గుండె జబ్బులు, నోరు, లివర్, ప్రేగు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని, కుటుంబం ఆర్థికంగా, మానసికంగా నాశనం అవుతుందని హెచ్చరించారు. సారాయి, గంజాయి తయారీ, రవాణా, అమ్మకం చట్టరీత్యా శిక్షార్హమైన నేరం అన్నారు. నాటు సారాయి తయారీదారుల గురించి సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి నాటుసారా మరియు



ఇతర మత్తు పదార్థాలా ద్వారా వచ్చే నష్టాల గురించి వివరించారు. యువత ఈ నవోదయం 2.0 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ కె మురళీమోహనరావు, హెడ్ కానిస్టేబుల్ బి రమణ, కానిస్టేబుల్ జగన్ పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్ చుట్టూ రాజకీయాలు

హైదరాబాద్ : తెలంగాణ రాజధాని హైదరాబాద్ వేదికగా జరగుతున్న ప్రతిష్టాత్మక అంతర్జాతీయ భారత్ సమ్మిట్ చుట్టూ ఇప్పుడు జాతీయ స్థాయిలో రాజకీయ చర్చ ప్రారంభమైంది. ఒకవైపు రాష్ట్రానికి అంతర్జాతీయ పారిశ్రామిక ప్రగతిని, సాంకేతిక పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వ యంత్రాంగం కార్యక్రమ ఏర్పాట్లను ముమ్మరం చేస్తోంది. అయితే, ఈ వేదికపై సీనియర్ కాంగ్రెస్ నేతలు చేసిన సంచలన వ్యాఖ్యలు, ఏఐసీసీ అగ్రనేతల భాగస్వామ్యం చూస్తుంటే.. ఇది కేవలం పారిశ్రామిక సదస్సా లేక కాంగ్రెస్ పార్టీ సిద్ధాంత ప్రచార వేదికనా అనే ప్రశ్నలు దౌత్య, రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.వివాదానికి ప్రధాన బీజం ఏఐసీసీ వేదికగా సీనియర్ నేత, మాజీ విదేశాంగ మంత్రి సల్మాన్ ఖుర్షిద్ చేసిన తాజా వ్యాఖ్యలే కారణం. స్విట్జర్లాండ్‌లోని దావోస్ సదస్సు తరహాలో హైదరాబాద్‌ను ఒక శాశ్వత అంతర్జాతీయ మేధో కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెబుతూనే.. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ విదేశాంగ ధోరణులను ఆయన పరోక్షంగా ప్రశ్నించారు. నెహ్రూ అలీన విధానం, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు రూపకల్పన చేసిన రాజనీతి సిద్ధాంతాలతో పాటు భవిష్యత్ ప్రపంచానికి రాహుల్ గాంధీ అందించే నూతన అంతర్జాతీయ దృక్పథాన్ని ప్రపంచ ప్రతినిధుల ముందుంచే వేదికగా దీనిని నిర్వహిస్తున్నామని ప్రకటించడం ద్వారా ఈ సదస్సు చుట్టూ రాజకీయ సమీకరణాలు వేడెక్కాయి.లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్వయంగా విచ్చేస్తుండటంతో పాటు శామ్ పిట్రోడా, శశి థరూర్, గుర్దీప్ సప్పల్ వంటి కాంగ్రెస్ రంగాధిపతులు ఈ కార్యక్రమ రూపకల్పనలో ప్రధాన భూమిక పోషించడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా 70కి పైగా దేశాల నుంచి విచ్చేస్తున్న దాదాపు 1,000 మంది ప్రతినిధులతో భౌగోళిక రాజకీయాలు, ప్రగతిశీల భావజాలం, ప్రజాస్వామ్య సూత్రాలపై చర్చలు జరపనున్నట్లు ప్రకటించారు. ఒక ప్రభుత్వ అధికారిక యంత్రాంగం, నిధులతో నడిచే సదస్సులో పార్టీ సిద్ధాంతాలకు, భావి రాజకీయ వ్యూహాలకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతవరకు సమంజసమనే డిబేట్



ప్రారంభమైంది.ఈ పరిణామాలపై విపక్ష బీజేపీ అత్యంత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతోంది. తెలంగాణ ప్రజల పన్నుల సొమ్మును, ప్రభుత్వ యంత్రాంగాన్ని రాహుల్ గాంధీ అంతర్జాతీయ ఇమేజ్ బిల్డింగ్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని ఎన్డీయే నేతలు ఆరోపిస్తున్నారు. నిజమైన పెట్టుబడుల సదస్సు అయితే ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలు, పరిశ్రమల ఒప్పందాలు కేంద్రంగా చర్చలు జరగాలని, అలాకాకుండా నెహ్రూ విదేశాంగ విధానం గురించి ప్రభుత్వ ఖర్చుతో సమావేశాలు పెట్టడమేంటని విపక్షాలు నిలదీస్తున్నాయి. రాష్ట్ర నిరుద్యోగులు, రైతుల ప్రయోజనాలను పక్కనబెట్టి పార్టీ ప్రచారానికి వేదికగా మార్చడాన్ని తాము అంగీకరించబోమని హెచ్చరిస్తున్నాయి. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విమర్శలను ఏమాత్రం ఒప్పుకోవడం లేదు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ వివాదంపై స్పందిస్తూ.. రాబోయే డిసెంబర్‌లో జరగబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ఈ భారత్ సమ్మిట్ ఒక బలమైన వైజ్ఞానిక, విజ్ఞాన భూమికగా ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. కేవలం ఫ్యాక్టరీలు, పారిశ్రామిక నిధులే కాకుండా ప్రపంచ స్థాయి విధాన నిర్ణేతలు, సాంకేతిక నిపుణులు హైదరాబాద్ వేదికగా ఆలోచనలు పంచుకోవడం వల్ల తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ప్రపంచపటంలో మరింత పెరుగుతుందని, దీనిని రాజకీయ కోణంలో చూడకూడదని ప్రభుత్వం వాదిస్తోంది. ఈ పరిణామాన్ని పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌తో పోల్చి చూస్తే ఆసక్తికరమైన తేడాలు కనిపిస్తాయి. విశాఖపట్నంలో నవంబర్ 12-13 తేదీల్లో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు సంపూర్ణంగా పారిశ్రామిక రంగాలు, ఒప్పందాల చుట్టూనే సాగుతుండగా.. హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్ మాత్రం ఆర్థిక అంశాలతో పాటు రాజకీయ, సామాజిక-రాజనీతి చర్చలకు వేదికగా మారుతోంది. అంతర్జాతీయ వేదికలపై నూతన ఆలోచనలు, పాలసీలపై చర్చలు జరగడం ఏ నగరానికైనా మైలేజ్ ఇచ్చే అంశమే. అయితే, పారిశ్రామిక ప్రగతి, ఉద్యోగ కల్పన అనే ప్రాథమిక లక్ష్యాలు నెరవేరినప్పుడే ప్రభుత్వ నిధులతో నిర్వహించే ఇటువంటి గ్లోబల్ సదస్సులకు నిజమైన సార్థకత చేకూరుతుందని అంటున్నారు.

నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ.

ఏడాది పూర్తి చేసుకున్న 'హెల్పింగ్ హ్యాండ్స్' సేవా కార్యక్రమం

దాతలకు, గ్రూప్ సభ్యులకు గ్రామస్తుల అభినందనలు

ఆలమూరు, నవంబర్ 13(మీ వార్త ప్రతినిధి) మండలంలోని సంధిపూడి గ్రామానికి చెందిన 'హెల్పింగ్ హ్యాండ్స్' గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా ఏడాది పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఈ నెలలో గ్రామానికి చెందిన నిరుపేదలు కనకాల అచ్చియమ్మ, పిల్లా ఆంజనేయులు కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు.భీమవరం వాస్తవ్యులు రేలంగి రత్నావతి మనమరాలు బొప్పన వేదామృత శ్రీ, మనవడు బొప్పన చతుర్ జన్మదినోత్సవం సందర్భంగా దాతలుగా ముందుకొచ్చి ఈ నెల సరుకులను సమకూర్చారు. అలాగే గ్రామంలో మరో కుటుంబానికి చెందిన దాసరి సత్యవతికి ఎప్పటిలాగే హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు సహకారంతో సమకూర్చిన నిత్యవసర వస్తువులను ఆమెకు అందజేశారు.గత ఏడాది కాలంగా క్రమం తప్పకుండా పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ గ్రూప్ సభ్యులను, దాతలను సందిపూడి గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.



ఏలేశ్వరంలో భక్తిశ్రద్ధలతో నాగుల చవితి.

ప్రత్తిపాడు నియోజకవర్గం.



ఏలేశ్వరం; నవంబర్ 13(మీ వార్తా ప్రతినిధి) పట్టణంలో, సనాతన సాంప్రదాయాల్లో ఒకటైన , నాగుల చవితిని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చెట్టుని పొట్టని పూజించాలి అనే సనాతన ధర్మంలో భాగంగా, ఈరోజు నాగుల చవితి పర్వదినాన, ప్రజలు బ్రహ్మ ముహూర్తం లోనే నిద్రలేచి, స్నానాధికాలు పూర్తిచేసుకుని, ఆవు పాలు, బుర్రగుంజు, చలివిడి, నువ్వులు, బెల్లం కలిపిన చిమ్మిడి, తంగేడు పువ్వులు, కోడిగుడ్లు తదితర వస్తువులను తీసుకొని, చేలలోకి వెళ్లి, పుట్టలను వెతుక్కుని, పుట్ట చుట్టూ ఉన్న తుప్పలను తొలగించి, పుట్టను కళ్ళపి చల్లి, ముగ్గులు వేసి, తాము తెచ్చిన పూజా పదార్థాలను నాగేంద్రుడికి పుట్టలో వేసి, తమ కుటుంబాన్ని సంతోష మయంగా జీవించేలా వరం ఇవ్వమని కోరుకుంటున్నారు.ం

ఏలేశ్వరం నుండి పంచారామం లకు స్పెషల్ బస్సులు;డిపో మేనేజర్ జీ వి సత్యనారాయణ.

ఏలేశ్వరం; నవంబర్ 13(మీ వార్తా ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఏలేశ్వరం బస్ డిపో నుండి కార్తీక మాస పర్వ దినాలలో, పవిత్ర పుణ్యక్షేత్రాలైన పంచారామ క్షేత్రాలను దర్శించుకునేందుకు, భక్తుల సౌకర్యార్థం , నవంబర్ 15, 22, 29 తేదీలతోపాటు డిసెంబర్ 7 వ తేదీన కూడా ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, ఒక్క రోజులోనే అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామ, మరియు సామర్లకోట లలో ఉన్న శివాలయాలను దర్శించుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నామని,ఆర్టీసీ ఏలేశ్వరం డిపో మేనేజర్ జి వీర సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ బస్సు సర్వీసు ఆయా తేదీలలో సాయంత్రం ఏడు గంటలకు బయలుదేరి, మరుసటి రోజు రాత్రి కి తిరిగి ఏలేశ్వరం డిపో చేరుతుందని టిక్కెట్టు వెల 1140 రూపాయలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ శైవ క్షేత్రాలను దర్శించాలనుకునేవారు టికెట్ల కొరకు...9959225532 ,7382910054, 9391851155, 7382910014 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని ఈ సందర్భంగా డి ఎం. జి వీర సత్యనారాయణ ప్రకటన లో తెలియజేశారు.



ఏలేశ్వరం లో కార్తీక వన సమారాధన కార్యక్రమం.

ప్రత్తిపాడు నియోజకవర్గం.



ఏలేశ్వరం;నవంబర్ 13(ఈ వార్త ప్రతినిధి) ఏలేశ్వరం పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త శరణ్య శ్రీను స్థానిక లింగంపర్తి రోడ్లో శుక్రవారం కార్తీక వన సమారాధన ఏర్పాటు చేశారు. ఈ వన సమారాధన కార్యక్రమంలో సుమారు 5000 మంది భక్తులు, అయ్యప్ప స్వాములు అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా శరణ్య శ్రీను మాట్లాడుతూ, కార్తీక మాసంలో ఉసిరి చెట్టు ఉన్న విష్ణుమూర్తిని పూజించి వనభోజనాలు చేసే వారికి సకల సౌభాగ్యాలు సంప్రాప్తిస్తాయని పురాణాల్లో వివరించినట్లు పెద్దలు చెబుతూ ఉంటారన్నారు. వన సమారాధనలో ఆధ్యాత్మికత, సామాజిక సాంస్కృతిక భావనలను పెంపొందించుకోవచ్చని,పిల్లలు పెద్దలు ఆహ్లాదకరమైన వాతావరణంలో వనభోజనాలను ద్వారా సంతోషంగా,ఆనందంగా గడపడం జరుగుతుందన్నారు. అనంతరం శరణ్య శ్రీను సతీమణి రత్నమాల 60వ పుట్టినరోజు వేడుకలను భారీ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.

వైసీపీ అధినేత వై ఎస్ జగన్ ను కలిసిన ఎంపీటీసీ అగ్నిపర్తి మోహన్



లింగపాలెం, నవంబర్ 13 (మీ వార్త విలేఖరి): మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ని నూతనంగా ఎన్నికయిన మఠంగూడెం వైసీపీ ఎంపీటీసీ గా గెలిచిన అగ్నిపర్తి మోహన్ తో పాటు వారి కుటుంబ సభ్యులు తాడేపల్లి లోని అయన నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ ఎంపీటీసీ కూటమి పార్టీలను ఎదురొడ్డి విజయం సాదించడం పట్ల అగ్నిపర్తి మోహన్ ను వైసీపీ అధినేత జగన్ అభినందించారు.

కె.జగన్నాధపురం సర్పంచ్ అభ్యర్థిగా గంగుమళ్ల శ్రీనివాస్!



అమలాపురం, మీ వార్త ప్రతినిధి, నవంబర్, 13 అయినవిల్లి మండలం కె.జగన్నాధపురం గ్రామ సర్పంచ్ పదవికి కూటమి బలపరిచిన అభ్యర్థిగా గంగుమళ్ల శ్రీనివాస్ పోటీ చేయనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం బీజేపీ రాష్ట్ర నాయకురాలు యనమదల రాజ్యలక్ష్మిని ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించి, ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ మోర్త సత్తిబాబు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు, బీజేపీ మండల అధ్యక్షులు యనమదల వెంకటరమణ పాల్గొన్నారు.

చైర్మన్ వేటుకూరి కి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



అమలాపురం, మీ వార్త ప్రతినిధి, నవంబర్, 13 రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు జన్మదినం సందర్భంగా ఆయన స్వగ్రామమైన మాగాంలోని శ్రీ పార్వతీ మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక లక్ష పత్రి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం వేదమంత్రోచ్చరణలతో మారుమోగింది. అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు యనమదల వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు, గ్రామ సొసైటీ అధ్యక్షులు వేటుకూరి రమేష్ రాజు, వేటుకూరి శ్రీనివాసరాజు, అల్లవరపు సోమయాజులు, అల్లవరపు చక్రవర్తి, గొల్లకోటి కృష్ణారావు తదితరులు సూర్యనారాయణ రాజును శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సజ్జనార్ కు షాక్...

హైదరాబాద్ : తెలంగాణ పోలీసు శాఖలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అనూహ్యమైన రీతిలో భారీ ప్రక్షాళనకు తెరలేపింది. ఒకేసారి 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జారీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీల్లో అత్యంత ప్రధానంగా చెప్పుకోవాల్సిన అంశం హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్‌కు ఎదురైన భారీ షాక్. అత్యంత కీలకమైన ఫోకల్ పోస్టు లో కొనసాగుతున్న 1996 బ్యాచ్ అధికారి సజ్జనార్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించి, ప్రాధాన్యత తక్కువగా ఉండే తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డైరెక్టర్ జనర గా బదిలీ చేశారు. అదనంగా స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ బాధ్యతలు అప్పగించినప్పటికీ, సజ్జనార్ వంటి కీలక అధికారిని లూప్ లైన్ తరహా విభాగానికి పంపడం వెనుక ప్రభుత్వ అంతర్గత వ్యూహాలు బలంగా పనిచేశాయన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.మరోవైపు, పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న 2001 బ్యాచ్ అధికారి అకున్ సబర్వాల్‌కు ప్రభుత్వం అత్యంత కీలకమైన పవర్‌ఫుల్ పోస్టింగ్ ఇచ్చి తన ప్రాధాన్యతను చాటుకుంది. అకున్ సబర్వాల్‌ను రాష్ట్ర శాంతిభద్రతల విభాగం అదనపు డీజీపీ గా నియమించడంతో పాటు, కోఆర్డినేషన్, టెక్నికల్ సర్వీసెస్ విభాగాల అదనపు బాధ్యతలను కూడా అప్పగించింది. ఇక సజ్జనార్ స్థానంలో కొత్త హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా 1995 బ్యాచ్ సీనియర్ ఐపీఎస్ అధికారి మహేష్ మురళీధర్ భగవత్ నియమితులయ్యారు. ఇప్పటివరకు శాంతిభద్రతల విభాగం డీజీపీగా పనిచేసిన ఆయన, గతంలో రాచకొండ కమిషనర్‌గా సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవంతో ఇప్పుడు రాజధాని శాంతిభద్రతలను పర్యవేక్షించనున్నారు.ఈ ప్రక్షాళనలో భాగంగా అవినీతి నిరోధక శాఖ , నిఘా, ఆర్టీసీ, పౌరసరఫరాల విభాగాల్లోనూ ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణి చారు సిన్హాను పూర్తిస్థాయి ఏసీబీ డీజీగా నియమిస్తూనే, సీఐడీ డీజీపీగా పూర్తి అదనపు బాధ్యతలు కొనసాగించింది. మల్టీజోన్-1 ఐజీగా ఉన్న ఎస్. చంద్రశేఖర్ రెడ్డిని ఏసీబీ డైరెక్టర్‌గా బదిలీ చేసింది. అలాగే గ్రేహౌండ్స్ ఆపరేషన్స్ డీజీపీగా ఉన్న డాక్టర్ అనిల్ కుమార్‌ను టీజీఎస్ఆర్టీసీ ఎండీగా నియమించగా, ఆర్టీసీ ఎండీగా ఉన్న వై. నాగిరెడ్డిని పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా మార్చింది. ఇక సివిల్ సప్లైస్ కమిషనర్‌గా ఉన్న ఎం. స్టీఫెన్ రవీంద్రను కొత్తగా ఏర్పాటైన తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో డైరెక్టర్‌గా నియమించగా, మహిళా భద్రత విభాగం డీజీపీగా డాక్టర్ సౌమ్య మిశ్రా, జైళ్ల శాఖ డీజీగా స్వాతి లక్రా బాధ్యతలు చేపట్టనున్నారు.గ్రేహౌండ్స్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్, మల్టీజోన్-1 ఐజీగా కార్తికేయ వంటి సమర్థులైన అధికారులను కీలక స్థానాల్లో నియమించడం ద్వారా రేవంత్ రెడ్డి సర్కార్ పోలీసు వ్యవస్థపై తన పట్టును మరింత బిగించినట్లయింది. త్వరలో జరగబోయే పాలనాపరమైన కార్యక్రమాలు, క్షేత్రస్థాయి పర్యటనల నేపథ్యంలోనే ఈ భారీ మార్పులకు శ్రీకారం చుట్టినట్లు స్పష్టమవుతోంది. కొందరు అధికారులకు లూప్ లైన్ పోస్టింగ్‌లతో షాక్ ఇస్తూనే, అకున్ సబర్వాల్, మహేష్ భగవత్, చారు సిన్హా వంటి అధికారులకు కీలక

మొగల్తూరు మండలం కాళీపట్నం ఈస్ట్ పంచాయతీలో



మొగల్తూరు నవంబర్ 13 మీ వార్త జిల్లా ప్రతినిధి. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం ఈస్ట్ పత్రికా ప్రకటన పచ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం కాళీపట్నం ఈస్ట్ పంచాయతీలో నివాసముంటున్న నేతల నరసింహులు అనే వ్యక్తి యొక్క అడ్రస్ ప్రూఫ్ కార్డ్స్ అన్ని చీఝ్ఝిశ్రీఘ చీఝ్ఝీంఅఎష్ట్రబశ్రీబ అని ముద్రణ ఈరీతిగా జరిగింది కానీ ఒక్క జూఘంంజూశీతీ లొ అఎష్ట్రుశ్రీఘ ఱుతీఘంఅఎష్ట్రబశ్రీబ అని తప్పుగా ముద్రించి యున్నారు జూఘంంజూశీతీ లొ ఉన్న ఈ ఎ అనే ఇంగ్లీషు అక్షరము మాత్రమే తొలగించాలని తెలియ చేయుచున్నను కానీ ఇప్పుడు అడ్రస్ ప్రూఫ్ అన్ని కార్డ్స్ లొ ఉన్న రీతిగా జూఘంంజూశీతీ లొ కూడ మార్పు చేయాలని పత్రిక ప్రకటన ద్వారా తెలియచేయు చున్నాను

కొబ్బరి తోట -2 చిలకలపూడి యూ పి హెచ్ సి ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం



చిలకలపూడి నవంబర్ 13 (మీ వార్త ప్రతినిధి) ఈరోజు 6వ వార్డ్ కొబ్బరి తోట 2.చిలకలపూడి యు పి హెచ్ సి పరిధి లో ఆయిల్ బాల్స్ వేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్స్ రాఘవేంద్ర రావు, భట్రాజు సూరిబాబు, హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, ఏ ఎన్ ఎమ్ సుభాన్ బి, ఆశ వర్కర్స్ సుజాత, వనజ పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ -- కృష్ణా జిల్లా వారు ధార్మిక చైతన్య కార్యక్రమాలు



మొవ్వ నవంబర్ 13(మీ వార్త ప్రతినిధి) గ్రామగ్రామాన భజన -- భక్తి -- ధార్మిక చైతన్యం,ఈరోజు పామర్రు నియోజకవర్గం, మొవ్వ మండలం, కోసూరు గ్రామంలోని దళితవాడకు చెందిన మహిళలు, భక్తులు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేపడుతున్న ధార్మిక చైతన్య కార్యక్రమాల్లో భాగంగా వాయిద్యాలు, తాళాల సహకారంతో భజన కార్యక్రమాలను ఆసక్తిగా నేర్చుకుంటున్నారు.భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, మన సంప్రదాయ భజన కీర్తనలను గ్రామీణ ప్రాంతాల్లో పునరుజ్జీవింపజేయడం, మహిళలు మరియు సామాజికంగా వెనుకబడిన వర్గాల ప్రజలను ధార్మిక కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములను చేయడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం.దేవభక్తి -- దేశభక్తి -- సామాజిక సమరసత అనే ఆశయాలతో ప్రతి గ్రామంలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకు విశ్వహిందూ పరిషత్ కృష్ణా జిల్లా నిరంతరం కృషి చేస్తోంది.జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం కార్యాలయ ప్రముఖ్ విశ్వహిందూ పరిషత్, కృష్ణా జిల్లా.

పోలీసుల భారీ ఫ్లాగ్ మార్చ్

ఎన్నికల్లో ప్రశాంత వాతావరణానికి భరోసా



లింగపాలెం, నవంబర్ 13 (మీ వార్త విలేఖరి): రానున్న ఎన్నికల నేపథ్యంలొ ప్రజల్లో భయాందోళనలు తొలగించి, ప్రశాంత వాతావరణంలొ ఎన్నికలు నిర్వహించేందుకు పోలీసులు భరోసా కల్పించారు. చింతలపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, ధర్మాజీగూడెం సబ్-ఇన్‌స్పెక్టర్ వెంకన్న ఆధ్వర్యంలొ లింగపాలెం (మం) కలరాయన గూడెం గ్రామంలొ సాయుధ దళాలతొ భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ క్రాంతి కుమార్, ఎస్ఐ వెంకన్న గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు, వ్యక్తులు అభిమానం పేరుతొ ఎదుటివారిని దూషించడం, అసత్య ప్రచారాలు చేయడం, వ్యక్తిగత విమర్శలకు పాల్పడటం చేయరాదని హెచ్చరించారు. ప్రచార కార్యక్రమాల్లో 18 ఏళ్ల లోపు పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ భాగస్వామ్యం చేయకూడదని, ప్రచారానికి ఉపయోగించకూడదని స్పష్టం చేశారు. రూ. 50,000 కంటే ఎక్కువ నగదుతొ ప్రయాణించే వారు ఆ డబ్బుకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలను విధిగా వెంట ఉంచుకోవాలని సీఐ క్రాంతి కుమార్ సూచించారు.

కానూరు గ్రామపంచాయతీ వన్నారు గ్రామంలో నాగుల చవితి వేడుకలు

కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ.



మచిలీపట్నం నవంబర్ 13(మీ వార్త ప్రతినిధి) కృష్ణా జిల్లా మచిలీపట్నం నార్త్ మండలం కానూరు గ్రామ పంచాయతి వన్నారు గ్రామంలో నాగుల చవితి సందర్భంగా జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ... ఈ కార్యక్రమంలో చీటికీనేటి అయ్యప్ప, బోలిశెట్టి నాని, గోపు వెంకట రమణ,మోకా రాజు, గోపాల కృష్ణా, ఇవన రామాంజనేయులు, బోలిశెట్టి రంగా,చీటికీనేటి మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

పుట్టల వద్ద భక్తుల కోలాహలం.. నాగేంద్రుడికి క్షీరాభిషేకం

తెల్లవారుజాము నుంచే బారులు తీరిన మహిళలు



ఎటపాక, నవంబర్ 13 (మీ వార్త ప్రతినిధి): ఎటపాక మండలంలోని బుట్టాయగూడెం, గన్నవరం తదితర గ్రామాల్లో నాగుల చవితి పర్వదిన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగాయి. పండుగను పురస్కరించుకుని ఆయా గ్రామాల్లో తెల్లవారుజాము నుంచే ఆధ్యాత్మిక సందడి నెలకొంది. మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో నాగేంద్ర స్వామి పుట్టల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగదేవతకు పాలు సమర్పించి, పసుపు, కుంకుమ, పూలతో పుట్టలను సుందరంగా అలంకరించారు. సంప్రదాయబద్ధంగా దీపారాధనలు చేసి, తమ మొక్కులను చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని నాగేంద్ర స్వామిని వేడుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని నాగదేవతను ప్రార్థించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో తరలిరావడంతో పుట్టల వద్ద పండుగ కోలాహలం కనిపించింది. భక్తులు కుటుంబ సమేతంగా ఆలయాలు, పుట్టలను దర్శించుకుని పూజలు చేయడంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా భక్తి వాతావరణం వెల్లివిరిసింది.

శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో అన్న ప్రసాద వితరణ



గుడివాడ నవంబర్ 13(మీ వార్త ప్రతినిధి) కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఈరోజు శుక్రవారం కావుట వలన అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు అన్నప్రసాద వితరణకు సహకరించిన దాతలు గుడ్లవల్లేరు రంగ డ కో వాస్తవ్యులు శ్రీ నాదెండ్ల వెంకట్రావు శ్రీమతి సాయి తులసి వారి కుమారులు శ్రీ రవికిరణ్ , శ్రీ శ్రీనివాస చక్రవర్తి కుటుంబ సభ్యులచే అన్న ప్రసాద వితరణ జగినది. అని దేవస్థాన చైర్మన్ శ్రీ ఈడే వెంకట విష్ణు మోహనరావు గారు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ఒక ప్రకటనలో తెలియజేసినారని తమ దినపత్రిక నందు వార్తగా ప్రచురించవలసినదిగా తెలియజేయడమైనది.

తాడేపల్లిగూడెం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పాలూరి వెంకటేశ్వరరావు పేరు ఖరారు



తాడేపల్లిగూడెం నవంబర్ 13 (మీ వార్త ప్రతినిధి) తాడేపల్లిగూడెం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా తాడేపల్లిగూడెం పట్నంలోని జువ్వలపాలెం కు చెందిన పాలూరి వెంకటేశ్వరరావు పేరు ఖరారు కాబడినట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ శుక్రవారం ఆయన కార్యాలయంలో ప్రకటించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే తో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు ఈతకోట తాతాజీ, చైర్మన్ అభ్యర్థి ఈతకోట తాతాజీ ఉన్నారు.

బిజినెస్

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరు

10 నెలల్లో రూ.44,305 కోట్ల ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు



హైదరాబాద్ నివాస గృహాల (రెసిడెన్షియల్) మార్కెట్ 2026 జనవరి నుంచి అక్టోబర్ కాలంలో స్థిరమైన పనితీరును కనబరిచింది. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ 'నైట్ ఫ్రాంక్ ఇండియా' విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం.. ఈ పది నెలల కాలంలో నగరంలో మొత్తం 61,033 నివాస ప్రాపర్టీల రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. వీటి మొత్తం విలువ రూ.44,305 కోట్లుగా నమోదైంది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే రిజిస్ట్రేషన్ల పరిమాణంలో 1 శాతం స్వల్ప తగ్గుదల కనిపించినప్పటికీ, మొత్తం లావాదేవీల విలువలో మాత్రం 3 శాతం పెరుగుదల నమోదు కావడం విశేషం. మార్కెట్‌లో ఖరీదైన, ప్రీమియం ప్రాపర్టీల కొనుగోళ్లు పెరగడమే ఇందుకు ప్రధాన కారణంగా నిలిచింది. గత గణాంకాలను పరిశీలిస్తే, 2025 జనవరి--అక్టోబర్ కాలంలో హైదరాబాద్‌లో రూ.43,048 కోట్ల విలువైన 61,699 రెసిడెన్షియల్ ప్రాపర్టీలు రిజిస్టర్ కాగా, 2024 ఇదే కాలంలో రూ.40,078 కోట్ల విలువైన 65,280 ప్రాపర్టీలు నమోదయ్యాయి. ఇక 2026 అక్టోబర్ నెల విషయానికి వస్తే, నగరంలో రూ.4,395 కోట్ల విలువైన 5,318 రిజిస్ట్రేషన్లు జరిగాయి. 2025 అక్టోబర్‌తో (6,194 ప్రాపర్టీలు) పోలిస్తే విక్రయాల పరిమాణం 14 శాతం, సెప్టెంబర్ 2026తో పోలిస్తే 5 శాతం తగ్గింది. లావాదేవీల విలువ కూడా వార్షిక ప్రాతిపదికన 3 శాతం, నెలవారీగా 2 శాతం తగ్గింది. సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 10 వరకు కొనసాగిన పితృపక్షాల సమయంలో సాధారణంగా కొనుగోలుదారులు కొత్త ప్రాపర్టీ లావాదేవీలను వాయిదా వేసుకోవడమే అక్టోబర్ మందగమనానికి ప్రధాన కారణమని నివేదిక స్పష్టం చేసింది. ఈ నివేదిక హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని ప్రైమరీ, సెకండరీ మార్కెట్ లావాదేవీలను పరిగణనలోకి తీసుకుని రూపొందించబడింది. నైట్ ఫ్రాంక్ ఇండియా ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శిశిర్ బైజల్ ఈ పరిణామాలపై స్పందిస్తూ.. "2026 జనవరి-అక్టోబర్ కాలంలో హైదరాబాద్ నివాస గృహాల మార్కెట్ లావాదేవీల పరిమాణం పరంగా స్థిరంగా కొనసాగింది. అదే సమయంలో నమోదైన లావాదేవీల విలువలో వార్షికంగా 3 శాతం వృద్ధి నమోదైంది. మార్కెట్ ధోరణిలో వస్తున్న మార్పును ఇది స్పష్టంగా సూచిస్తోంది. ముఖ్యంగా అధిక విలువ కలిగిన ప్రీమియం గృహాలు మొత్తం లావాదేవీల విలువను గణనీయంగా పెంచుతున్నాయి. అక్టోబర్ నెలలో పితృపక్షాల కారణంగా రిజిస్ట్రేషన్లు కొంత మందగించినప్పటికీ, మార్కెట్ వృద్ధి అనేది రిజిస్ట్రేషన్ల సంఖ్యతో పాటు ప్రాపర్టీల సేల్స్ వ్యాల్యూ ద్వారా సానుకూలంగా సాగుతోంది" అని వివరించారు. బడ్జెట్ విభాగాల వారీగా పరిశీలిస్తే, 2026 జనవరి-అక్టోబర్ కాలంలో రూ.50 లక్షల లోపు ధర ఉన్న ఇళ్లే రిజిస్ట్రేషన్లలో అత్యధిక వాటా (సుమారు 55 శాతం) దక్కించుకున్నాయి. రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి లోపు ఉన్న ఇళ్లు 25 శాతం వాటాను, రూ.1 కోటికి పైబడిన ఇళ్లు 20 శాతం వాటాను నమోదు చేశాయి. అయితే, మొత్తం లావాదేవీల విలువలో మాత్రం రూ.1 కోటికి పైబడిన లగ్జరీ ఇళ్లే ఆధిపత్యం చెలాయించాయి. 2026 పది నెలల కాలంలో నమోదైన మొత్తం విలువలో ఈ ప్రీమియం విభాగం వాటా ఏకంగా 51 శాతంగా (గతేడాది 50 శాతం) ఉంది. ఈ కేటగిరీ రిజిస్ట్రేషన్లు 12,246 నుంచి 12,322కి పెరగగా, వీటి మొత్తం విలువ రూ.21,475 కోట్ల నుంచి 6 శాతం వృద్ధితో రూ.22,680 కోట్లకు చేరింది. మరోవైపు, ?50 లక్షల లోపు ఇళ్ల రిజిస్ట్రేషన్లు 34,062 నుంచి 2 శాతం తగ్గి 33,420కి చేరాయి. వీటి లావాదేవీల విలువ మాత్రం రూ.10,710 కోట్ల నుంచి స్వల్పంగా పెరిగి రూ.10,751 కోట్లుగా నమోదైంది. రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి మధ్య ఉన్న విభాగంలో రిజిస్ట్రేషన్లు 15,391 నుంచి 15,289కి (1 శాతం తగ్గుదల), లావాదేవీల విలువ రూ.10,862 కోట్ల నుంచి రూ.10,768 కోట్లకు తగ్గాయి. అక్టోబర్ నెలలో ప్రీమియం విభాగం మరింత బలంగా కనిపించింది. అక్టోబర్‌లో నమోదైన మొత్తం విలువలో రూ.1 కోటి పైబడిన ఇళ్ల వాటా ఏకంగా 59 శాతంగా నమోదైంది.

అమెరికాలో ఇళ్ల అమ్మకాలు డౌన్..

16 ఏళ్ల కనిష్టానికి విక్రయాలు.. ధరలు మాత్రం పైపైకే!

అక్టోబర్‌లో 5.5% మేర తగ్గిన విక్రయాలు

అమ్మకాలు తగ్గినా ఆగని ధరల పెరుగుదల.. వరుసగా 40వ నెలలోనూ పైపైకే

2000 సంవత్సరం తర్వాత గరిష్ఠ స్థాయికి చేరిన మార్ట్‌గేజ్ వడ్డీ రేట్లే ప్రధాన కారణం

వడ్డీ రేట్లు తగ్గితే డిమాండ్ భారీగా పుంజుకుంటుందని నిపుణుల అంచనా



అమెరికాలో గృహ విక్రయ రంగం తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. మార్ట్‌గేజ్ వడ్డీ రేట్లు రికార్డు స్థాయిలో పెరగడంతో ఇళ్ల అమ్మకాలు గత 16 ఏళ్లలో ఎన్నడూ లేనంత కనిష్ట స్థాయికి పడిపోయాయి. అయితే, అమ్మకాలు భారీగా తగ్గినప్పటికీ, ఇళ్ల ధరలు మాత్రం పైపైకే వెళ్తుండటం గమనార్హం. ఈ వింత పరిస్థితి కొనుగోలుదారులను తీవ్ర గందరగోళానికి గురిచేస్తోంది. నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్ (ఎన్ఏఆర్) గురువారం విడుదల చేసిన నివేదిక ప్రకారం.. అక్టోబర్‌లో పాత ఇళ్ల అమ్మకాలు సెప్టెంబర్‌తో పోలిస్తే 5.5% తగ్గి, వార్షిక రేటు 3.75 మిలియన్లకు పడిపోయాయి. గత ఏడాది అక్టోబర్‌తో పోలిస్తే ఇది 8.8% తక్కువ. 2010 ఆగస్టు తర్వాత ఇదే అత్యంత తక్కువ అమ్మకాల రేటు కావడం గమనార్హం. ఒకవైపు అమ్మకాలు పడిపోతున్నా, మరోవైపు ధరలు తగ్గకపోవడం మార్కెట్‌లో నెలకొన్న విచిత్ర పరిస్థితిని తెలియజేస్తోంది. దేశవ్యాప్తంగా ఇళ్ల సగటు ధర గత ఏడాదితో పోలిస్తే 0.4% పెరిగి 416,700 డాలర్లకు చేరింది. ఇలా ధరలు పెరగడం ఇది వరుసగా 40వ నెల. ఈ పరిస్థితిపై ఎన్ఏఆర్ చీఫ్ ఎకానమిస్ట్ లారెన్స్ యున్ స్పందిస్తూ.. "2000 సంవత్సరం తర్వాత మార్ట్‌గేజ్ వడ్డీ రేట్లు ఈ స్థాయిలో పెరగడం ఇదే మొదటిసారి. అందుకే ఇల్లు కొనడం చాలా కష్టంగా మారింది. ఫలితంగా, అమ్మకాలు దశాబ్దకాలంలో కనిష్ట స్థాయికి చేరాయి" అని వివరించారు. దేశంలోని మిడ్‌వెస్ట్, సౌత్, వెస్ట్ ప్రాంతాల్లో అమ్మకాలు క్షీణించగా, నార్త్ ఈస్ట్‌లో స్థిరంగా ఉన్నాయి. అమ్మకాలు మందగించడంతో మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఇళ్ల సంఖ్య (ఇన్వెంటరీ) పెరిగింది. ప్రస్తుతం 1.59 మిలియన్ల ఇళ్లు అమ్మకానికి ఉన్నాయి. ఇది 5.1 నెలల సప్లైకి సమానం. అయితే, సప్లై పెరిగినప్పటికీ ధరలు తగ్గకపోవడానికి బలమైన కారణం ఉందని నిపుణులు అంటున్నారు. ఇప్పటికే ఇళ్లు ఉన్న యజమానులు ఆర్థికంగా బలంగా ఉన్నారని, ఆస్తుల విలువ పెరగడంతో వారు తక్కువ ధరలకు అమ్మడానికి ఇష్టపడటం లేదని లారెన్స్ యున్ తెలిపారు. మొత్తం లావాదేవీలలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా అమ్మిన ఇళ్లు కేవలం 2% మాత్రమే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మార్ట్‌గేజ్ వడ్డీ రేట్లు తగ్గితే, ఇళ్లు కొనాలని వేచి చూస్తున్న వారి నుంచి భారీ డిమాండ్ (పెంట్-అప్ డిమాండ్) పుంజుకునే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. ప్రస్తుతం మాత్రం అధిక ధరలు, వడ్డీ రేట్ల కారణంగా కొనుగోలు శక్తి అన్ని ప్రాంతాల్లోనూ గణనీయంగా తగ్గిందని అన్నారు.

మైక్రోసాఫ్ట్ 365 సేవల్లో అంతరాయం..

5 గంటలు స్తంభించిన వివిధ అప్లికేషన్లు



న్యూయార్క్: మైక్రోసాఫ్ట్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. మైక్రోసాఫ్ట్ 365 కింద పనిచేసే వివిధ అప్లికేషన్లు మొరాయించాయి. గురువారం సుమారు 5 గంటల పాటు ఔట్‌లుక్, టీమ్స్‌తో పాటు ఇతర కొన్ని అప్లికేషన్లు స్తంభించిపోయాయి. దీంతో వేలాది మంది మైక్రోసాఫ్ట్ 365 అప్లికేషన్ యూజర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఓపెన్ఏఐతో పాటు ఆంథ్రోపిక్ సేవలకు కూడా మైక్రోసాఫ్ట్ వల్ల అవరోధాలు కలిగాయి. అయితే సేవలు నిలిచిపోయిన సర్వర్లను రిస్టోర్ చేసేందుకు మైక్రోసాఫ్ట్ వర్క్ చేస్తున్నట్లు తెలిసింది. యూజర్లు మెల్లమెల్లగా తమ సర్వీసులకు కనెక్ట్ అవుతున్నారని కంపెనీ తాజాగా తన రిపోర్టులో చెప్పింది. డౌన్‌డిటెక్టర్ ప్రకారం .. ఔట్‌లుక్ సేవల్లో గురువారం మధ్యాహ్నం తీవ్ర స్థాయిలో అంతరాయం ఏర్పడినట్లు తెలిసింది. అయితే సాయంత్రం వరకు ఆ సమస్య తగ్గింది. మైక్రోసాఫ్ట్ 365కి సంబంధించిన ఇష్యూలు అన్నీ నిన్న సాయంత్రం వరకు గణనీయంగా తగ్గినట్లు కంపెనీ చెప్పింది. టీమ్స్‌ను యాక్సెస్ చేసేందుకు కూడా యూజర్లకు కొంత సమయం పట్టింది. సర్వర్లపై ఒకేసారి అధిక లోడు పడడం వల్ల సేవల్లో అవరోధాలు ఎదురైనట్లు మైక్రోసాఫ్ట్ చెప్పింది. మైక్రోసాఫ్ట్ 365 సర్వీసుల్లో సమస్యలు ఎదుర్కొంటున్న యూజర్ల రిపోర్టులపై దర్యాప్తు చేస్తున్నట్లు కంపెనీ పేర్కొన్నది. ప్రభావానికి గురైన సర్వర్లను మళ్లీ ఆన్‌లైన్‌లోకి తెచ్చే ఏర్పాట్లు జరుగుతున్నట్లు కంపెనీ వెల్లడించింది. కెపాసిటీని రిస్టోర్ చేశామని, యూజర్లు నెమ్మదిగా రికవరీ అవుతారని మైక్రోసాఫ్ట్ తన స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నది.

నాలుగో వన్డేలో భారత్‌కు ఘోర పరాజయం..

244 పరుగులతో న్యూజిలాండ్ చారిత్రక విజయం!

334 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా

89 పరుగులకే టీమిండియా ఆలౌట్

తొలి ఓవర్‌లోనే రోహిత్, కోహ్లీ, అయ్యర్ ఔట్

27 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టిన మాట్ హెన్రీ

ఆదివారం జరిగే ఐదో వన్డే నిర్ణయాత్మకం



న్యూజిలాండ్ పేసర్ మాట్ హెన్రీ నిప్పులు చెరిగే బౌలింగ్‌తో భారత బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చాడు. తొలి ఓవర్‌లోనే మూడు వికెట్లు తీసి ప్రత్యర్థిని కోలుకోలేని దెబ్బ తీశాడు. మొత్తంగా 27 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టి కెరీర్‌లోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. దీంతో నాలుగో వన్డేలో న్యూజిలాండ్ 244 పరుగుల భారీ తేడాతో భారత్‌పై ఘన విజయం సాధించింది. 334 పరుగుల లక్ష్య ఛేదనలో టీమిండియా 89 పరుగులకే కుప్పకూలింది. ఈ విజయంతో ఐదు వన్డేల సిరీస్‌లో భారత్ ఆధిక్యం 2-1కి తగ్గింది. ఆదివారం ఇదే మైదానంలో జరిగే చివరి మ్యాచ్ సిరీస్ విజేతను నిర్ణయించనుంది. ఒక్క పరుగు కూడా చేయకముందే భారత జట్టు పతనం మొదలైంది. హెన్రీ వేసిన తొలి బంతికే ఫిన్ అలెన్‌కు క్యాచ్ ఇచ్చి రోహిత్ శర్మ వెనుదిరిగాడు. ఆ తర్వాత నాలుగో బంతికి విరాట్ కోహ్లీ బౌల్డ్ అయ్యాడు. హెన్రీ అదే ఊపులో ఓ చక్కని ఇన్‌స్వింగర్‌తో శ్రేయస్ అయ్యర్‌ను ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్‌కు పంపాడు. అంపైర్ నాటౌట్‌గా ప్రకటించినా.. రివ్యూలో నిర్ణయం న్యూజిలాండ్‌కు అనుకూలంగా వచ్చింది. భారత వన్డే క్రికెట్ చరిత్రలో రోహిత్, కోహ్లీ ఒకే మ్యాచ్‌లో డకౌట్ కావడం ఇది రెండోసారి. ఆ తర్వాత రుతురాజ్ గైక్వాడ్ (5)ను కైల్ జేమీసన్ ఔట్ చేయడంతో భారత్ 9 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. 1983 ప్రపంచకప్‌లో జింబాబ్వేతో మ్యాచ్‌లోనూ భారత్ ఇదే దశలో 9/4తో నిలిచింది. అప్పట్లో కపిల్ దేవ్ అద్భుతంగా ఆడి 175 పరుగులతో జట్టును ఆదుకున్నాడు. ఈసారి మాత్రం అలాంటి ఇన్నింగ్స్ ఆడేవారు కరవయ్యారు. అక్షర్ పటేల్ (21), ఇషాన్ కిషన్ (27) ఐదో వికెట్‌కు 70 బంతుల్లో 44 పరుగులు జోడించి జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ సాధించి పెట్టే ప్రయత్నం చేశారు. అయితే అక్షర్‌ను మాథ్యూ ఫిషర్ వెనక్కి పంపాడు. రెండో స్పెల్‌కు వచ్చిన హెన్రీ.. తన తొలి బంతికే ఇషాన్‌ను బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత 143 కిలోమీటర్లకు పైగా వేగంతో వేసిన బౌన్సర్‌తో ఫిషర్.. ఆకిబ్ నబీని పెవిలియన్‌కు పంపాడు. కుల్దీప్ యాదవ్‌ను బౌల్డ్ చేయడంతో హెన్రీ ఐదు వికెట్లు పూర్తి చేసుకున్నాడు. నమన్ ధీర్ (21) కాసేపు ఎదురుదాడికి దిగాడు. ఫిషర్ బౌలింగ్‌లో రెండు సిక్సర్లు బాదినా.. చివరకు ఎక్స్‌ట్రా కవర్‌లో క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. గుర్నూర్ బ్రార్‌ను బౌల్డ్ చేయడంతో హెన్రీ భారత ఇన్నింగ్స్‌కు తెరదించాడు. ఫిషర్ మూడు వికెట్లు పడగొట్టగా.. జేమీసన్ ఆరు ఓవర్లలో కేవలం 12 పరుగులే ఇచ్చి ఒక వికెట్ తీశాడు. ఏడాది విరామం తర్వాత వన్డేల్లో బరిలోకి దిగిన హెన్రీ మాత్రం భారత బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. అంతకుముందు న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 333 పరుగులు చేసింది. విల్ యంగ్ (125) శతకంతో చెలరేగగా.. టిమ్ సీఫెర్ట్ (58) అర్ధశతకంతో రాణించాడు. అక్షర్ పటేల్ రెండు వికెట్లు తీయగా.. ఆకిబ్ నబీ కూడా రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ విజయంతో ఆదివారం జరిగే నిర్ణయాత్మక మ్యాచ్‌పై ఆసక్తి పెరిగింది.

తనను ఔట్ చేసిన బౌలర్‌కు కోహ్లీ అరుదైన బహుమతి..



మైదానంలో ప్రత్యర్థులుగా తలపడినా.. ఆట ముగిశాక పరస్పరం గౌరవించుకోవడంలో టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ ఎప్పుడూ ముందుంటాడు. న్యూజిలాండ్‌తో నాలుగో వన్డేలో భారత బ్యాటింగ్ పతనానికి కారణమైన కివీస్ పేసర్ మాట్ హెన్రీకి తన జెర్సీని బహుమతిగా ఇచ్చి మరోసారి క్రీడాస్ఫూర్తిని చాటాడు. మౌంట్ మాంగనూయిలోని బే ఓవల్ వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో హెన్రీ నిప్పులు చెరిగే బంతులతో భారత్‌ను దెబ్బతీశాడు. తన వన్డే కెరీర్‌లోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేస్తూ 27 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్‌లను డకౌట్ చేశాడు. వన్డేల్లో భారత్ తొలి 3 వికెట్లను పరుగులేమీ చేయకుండానే కోల్పోవడం ఇదే తొలిసారి. హెన్రీ బౌలింగ్‌లో నాలుగు బంతులాడి డకౌటైన కోహ్లీ.. మ్యాచ్ అనంతరం అతడిని అభినందించాడు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు అందుకున్న హెన్రీని కలిసి తన టీమిండియా జెర్సీని అందించాడు. ఇద్దరూ చిరునవ్వులు చిందిస్తూ మ్యాచ్ గురించి కాసేపు మాట్లాడుకున్నారు. కోహ్లీని హెన్రీ ఐదో బంతికి క్లీన్‌బౌల్డ్ చేశాడు. తొలుత బయటకు వెళ్లేలా బంతులు వేసిన అతడు.. ఆ తర్వాత లోపలికి దూసుకొచ్చే బంతితో కోహ్లీని బోల్తా కొట్టించాడు. అనంతరం శ్రేయస్ అయ్యర్‌ను రివ్యూ ద్వారా ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. ఆ తర్వాత ఇషాన్ కిషన్ (27), అక్షర్ పటేల్ (21), నమన్ ధీర్ (21) కొంత పోరాడినా భారత్ లక్ష్యం దిశగా సాగలేకపోయింది.

స్పోర్ట్స్

ఎవరూ కావాలని వికెట్ పారేసుకోలేదు



కొత్త బంతితో న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ కనబరిచిన అద్భుతమైన లైన్ అండ్ లెంగ్తే మ్యాచ్ ఫలితాన్ని శాసించిందని భారత తాత్కాలిక కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ స్పష్టం చేశాడు. బే ఓవల్ వేదికగా జరిగిన నాలుగో వన్డేలో భారత జట్టు 89 పరుగులకే కుప్పకూలి, 244 పరుగుల భారీ తేడాతో పరాజయం పాలైన అనంతరం అయ్యర్ మాట్లాడారు. ప్రత్యర్థి బౌలర్ హెన్రీ అసాధారణ ప్రదర్శనను ప్రశంసించడంతో పాటు మ్యాచ్‌లో చోటుచేసుకున్న పరిణామాలను విశ్లేషించాడు. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెజెంటేషన్ కార్యక్రమంలో శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ.. పిచ్ ప్రవర్తించిన తీరుపై కీలక వ్యాఖ్యలు చేశాడు. "మొదటి ఇన్నింగ్స్‌కు, రెండో ఇన్నింగ్స్‌కు మధ్య పిచ్ పరిస్థితుల్లో చాలా పెద్ద తేడా కనిపించింది. అయితే ఎవరికి దక్కాల్సిన గుర్తింపు వారికి కచ్చితంగా ఇవ్వాలి. హెన్రీ తొలి బంతి నుంచే సరైన ప్రదేశాల్లో బంతులు విసిరిన తీరు నిజంగా అద్భుతం. మొదటి ఇన్నింగ్స్‌లో కివీస్ బ్యాటర్లు బంతి పైకి లేస్తున్న సమయంలో కూడా చక్కగా షాట్లు ఆడారు. ఆ తర్వాత వారు 330కి పైగా పరుగులు చేయడంతో ఇది బ్యాటింగ్‌కు అనుకూలమైన వికెట్ అని మేము భావించాం. ఫీల్డింగ్‌లో ఒకట్రెండు క్యాచ్‌లు చేజారినప్పటికీ, ఆటలో అవి సహజమే" అని అయ్యర్ పేర్కొన్నాడు. లక్ష్య ఛేదనలో ఎదురైన ఇబ్బందుల గురించి చెబుతూ.. "తొలి ఇన్నింగ్స్ చూసిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో మేమంతా పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉన్నాం. ఈ లక్ష్యాన్ని సులువుగానే ఛేదించగలమని అనుకున్నాం. కానీ రెండో ఇన్నింగ్స్‌లో బంతి ఊహించని రీతిలో లోపలికి, బయటకు సీమ్ అయింది. అలాంటి పరిస్థితుల్లో క్రీజులో ఎలా ఆడాలో బ్యాటర్లకు అర్థం కాలేదు. మా బ్యాటర్లు ఎవరూ కావాలని వికెట్ పారేసుకోలేదు. కివీస్ పేసర్లు విసిరిన అత్యుత్తమ డెలివరీలకే వికెట్లు పడ్డాయి" అని శ్రేయస్ అయ్యర్ వివరించారు. ఈ మ్యాచ్‌లో కివీస్ పేసర్ మ్యాట్ హెన్రీ ఆరంభంలోనే టీమిండియాను కోలుకోలేని దెబ్బతీశాడు. భారత్ ఇంకా ఖాతా తెరవకముందే.. తొలి ఓవర్లోనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను పెవిలియన్ పంపాడు. ఆ ఓవర్ చివరి బంతికి శ్రేయస్ అయ్యర్‌ను ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేసి టీమిండియా నడ్డి విరిచాడు. అనంతరం నిప్పులు చెరిగిన హెన్రీ 6 వికెట్లు తీసి కేవలం 27 పరుగులు మాత్రమే ఇచ్చి తన కెరీర్ అత్యుత్తమ గణాంకాలను నమోదు చేశాడు. ఈ పరాజయం భారత్‌ను పలు ప్రతికూల రికార్డుల్లో నిలిపింది. 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత పవర్‌ప్లేలో భారత్ నమోదు చేసిన అత్యల్ప స్కోరు (26/4) ఇదే కావడం గమనార్హం. అంతేకాకుండా పరుగుల పరంగా వన్డే క్రికెట్ చరిత్రలో భారత్‌కు ఇది రెండో అతిపెద్ద పరాజయంగా నమోదైంది. ఈ ఓటమితో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ ఆధిక్యం 2-1కి తగ్గింది. అయితే ఈ పరాజయాన్ని వీలైనంత త్వరగా మర్చిపోవాల్సిన అవసరం ఉందని శ్రేయస్ అయ్యర్ అన్నాడు. "ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఎక్కడ లోపాలు జరిగాయో విశ్లేషించుకుని, ఈ ఫలితాన్ని పక్కన పెట్టడం చాలా ముఖ్యం. సిరీస్‌లో ఇప్పటికే మేము రెండు మ్యాచ్‌లు గెలిచామన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. దాని నుంచి సానుకూల అంశాలను తీసుకుని, సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌కు సరికొత్త ఉత్సాహంతో బరిలోకి దిగుతాం" అని స్పష్టం చేశాడు. సిరీస్ విజేతను తేల్చే ఐదో వన్డే ఆదివారం ఇదే బే ఓవల్ మైదానంలో జరగనుంది.



త్రిగుణ్ 'జంగా' గ్లింప్స్ విడుదల..

రా అండ్ రస్టిక్ లుక్‌లో అదరగొట్టిన హీరో!

శ్రీమతి వనిత కిలారి సమర్పణలో ఆర్‌కె ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై రమ్య కిలారి, జయచంద్ర నాయుడు కిలారి నిర్మిస్తున్న సరికొత్త చిత్రం 'జంగా'. కెవిన్ గడ్డం (శ్రీహరి) దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను ప్రముఖ దర్శకులు రాంగోపాల్ వర్మ తాజాగా విడుదల చేశారు. త్రిగుణ్ కెరీర్‌లో ఇది సరికొత్త మైలురాయిగా నిలవనుందని ఈ గ్లింప్స్ చూస్తే స్పష్టమవుతోంది. ఈ చిత్రంలో త్రిగుణ్ సరసన నేహా పఠాన్ నటించగా, వరలక్ష్మి శరత్ కుమార్, శ్రావణ్, మధునందన్, గగన్ విహారి, చందు గౌడ, సమీర్, నాగ మహేష్, భూపాల్ రాజు, రఘు కారుమంచి, రచ్చ రవి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'కొన్ని లక్షల ఏండ్లు పట్టింది.. పశువు మనిషి అవ్వడానికి.. మళ్లీ పశువు అవుతానంటే నేను ఒప్పుకోను.. మనిషి పశువు అయితే.. మరణం వదం అయితాది' అంటూ త్రిగుణ్ చెప్పిన శక్తివంతమైన డైలాగ్స్ సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచేస్తున్నాయి. రా అండ్ రస్టిక్ లుక్‌లో త్రిగుణ్ కనిపిస్తుండగా, మరోవైపు వరలక్ష్మి శరత్ కుమార్ కూడా పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించి ఆకట్టుకుంటున్నారు. మానవ భావోద్వేగాలు, పుట్టుక-చావుల మధ్య ఉండే సంక్లిష్టతలు, ఆధ్యాత్మిక కోణాలను స్పృశిస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు కృష్ణ సౌరభ్ సంగీతం అందిస్తుండగా, వెంకట్ సి. దిలీప్ కెమెరామెన్‌గా, ప్రవీణ్ పూడి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రసాద్ వర్మ, ప్రేమ్ రాజ్ మాటలు అందిస్తుండగా, కాసర్ల శ్యామ్, పూర్ణాచారి, కళ్యాణ్ చక్రవర్తి పాటలు రాస్తున్నారు. విభిన్న కథాంశంతో వస్తున్న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు రానుందనే దానిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది.

వారణాసి మూవీ.. వాయిదా పడే ఛాన్స్!

మహేశ్ బాబు- రాజమౌళి కాంబోలో వస్తోన్న మోస్ట్ అడ్వెంచరస్ మూవీ వారణాసి. వీరిద్దరి కాంబోలో వస్తోన్న తొలి చిత్రం కావడంతో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో బాలీవుడ్ భామ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా కనిపించనుంది. మలయాళ సూపర్‌స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకు రానుందని ఇప్పటికే ప్రకటించారు. తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్‌కు సంబంధించిన ఓ టాక్ వైరల్‌గా మారింది. వారణాసి వాయిదా పడనుందనే వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ముందుగా ప్రకటించిన తేదీకి రాకపోవచ్చని లేటెస్ట్ టాక్. వచ్చే ఏడాది ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు వచ్చే ఛాన్స్ ఉందని నెట్టింట ప్రచారం జరుగుతోంది. మహేశ్ బాబు బర్త్ డే ఆగస్టు 9న కావడంతో అదే నెలలో విడుదలకు ప్లాన్ చేస్తున్నారని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఒకవేళ అదే జరిగితే మహేశ్ బాబు ఫ్యాన్స్‌కు డబుల్ బొనాంజా లభించనుంది. బర్త్ డేతో పాటు వారణాసి మూవీని సెలబ్రేట్ చేసుకునే ఛాన్స్ అభిమానులకు దక్కనుంది. కాగా..ఈ చిత్రంలో మహేష్ బాబు రుద్ర పాత్రలో కనిపించనున్నారు. రామాయణ ఎపిసోడ్‌లో కాసేపు శ్రీరాముడిగానూ కనువిందు చేయనున్నారు. ప్రియాంక చోప్రా మందాకిని పాత్ర పోషిస్తుండగా.. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కుంభగా కనిపించనున్నారు.





టాలీవుడ్‌లో మరో వాయిదా..

రష్మిక 'మైసా' రిలీజ్ డేట్ మారనుందా?

టాలీవుడ్‌లో సినిమాల వాయిదాల పర్వం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే పలు భారీ చిత్రాలు అనుకున్న తేదీలకు రాలేకపోతుండగా, తాజాగా ఆ జాబితాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్న నటిస్తున్న లేడీ ఓరియెంటెడ్ యాక్షన్ మూవీ 'మైసా' కూడా చేరినట్లు ఫిలిం నగర్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రంలో రష్మిక తొలిసారిగా ఒక గిరిజన యువతిగా మైసా అనే ఛాలెంజింగ్ పాత్రలో కనిపించనున్నారు. తన జాతికి జరిగిన అన్యాయంపై పోరాడే ఈ పాత్ర కోసం ఆమె ప్రత్యేకంగా మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ కూడా తీసుకున్నారు. డూప్ లేకుండా రిస్కీ ఫైట్ సీక్వెన్స్‌లలో నటించినట్లు ఇటీవల విడుదలైన టీజర్ ద్వారా స్పష్టమైంది. రవీంద్ర పుల్లే దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా రష్మిక కెరీర్‌లోనే బిగ్గెస్ట్ టర్నింగ్ పాయింట్‌గా మారుతుందని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే, ముందుగా ఈ సినిమాను నవంబర్ 27న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యం కావడంతో ఈ విడుదల తేదీ మారే అవకాశం ఉందని తెలుస్తోంది. నవంబర్ 27కి బదులుగా సరిగ్గా వారం రోజులు ఆలస్యంగా డిసెంబర్ 4న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర యూనిట్ యోచిస్తున్నట్లు సమాచారం. త్వరలోనే దీనిపై సినిమా నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ప్రస్తుతం వ్యక్తిగత కారణాల వల్ల విదేశీ టూర్‌లో ఉన్న రష్మిక, ఆ ప్రయాణం ముగిసిన వెంటనే సినిమా ప్రమోషన్లలో వేగం పెంచనున్నారు. రావు రమేష్, సముద్రఖని, గురు సోమసుందరం, ఈశ్వరీ రావు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.

100 అడుగుల క్రేన్ నా కళ్లముందే.. భయంతో వణికిపోయా

సినిమా చూడటానికి తెరపై అందంగానే ఉంటుంది. కానీ తెర వెనక చాలా కష్టంతో పాటు అప్పుడప్పుడు ప్రమాదాలూ జరుగుతుంటాయి. కమల్ హాసన్ 'ఇండియన్ 2' షూటింగ్ సందర్భంగా అలాంటి ఓ ఘోర ప్రమాదం జరిగి ముగ్గురు వ్యక్తులు చనిపోయారు. అయితే తాను ఆ ప్రమాదంలో చనిపోయేదాన్ని అని చెప్పిన కాజల్.. ఎలా బతికి బయటపడ్డానో తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. 'వారం క్రితం సింగపూర్‌లోని నా మైనపు విగ్రహావిష్కరణ జరిగింది. అందులో పాల్గొని తిరిగి ఇండియన్ 2(భారతీయుడు 2) షూటింగ్ కోసం చెన్నై వచ్చాను. స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే యాక్షన్ సీన్స్ రాత్రిపూట తీస్తున్నారు. నేను 80ఏళ్ల మహిళగా మేకప్‌లో ఉన్నా. సాధారణంగా మా సీన్స్ లేకపోతే మానిటర్ దగ్గర కూర్చుని చూస్తుంటాం. కానీ ఆ రోజు అక్కడ కూర్చోలేదు. నడుచుకుంటూ ముందుకు వెళ్తుంటే, ఉన్నట్టుండి 100 అడుగుల భారీ క్రేన్ నా కళ్ల ముందే కూలిపోయింది. నా మీద కూడా క్రేన్ పడిపోయిందేమో అనుకున్నా' 'మొదట నేను చనిపోయేదాన్ని. కానీ ఎవరో నన్ను చేయిపట్టుకుని వెనక్కి లాగారనిపించింది. కళ్ల ముందే ప్రమాదం జరగడంతో భయంతో వణికిపోయాను. కదలకుండా ?అక్కడే ఉండిపోయాను. ఒక్కసారి తేరుకుని అందరితో కలిసి పరిగెత్తడం మొదలుపెట్టాను. ఆ సంఘటన తలుచుకుంటే ఇప్పటికీ ఒళ్లు జలదరిస్తుంది. దేవుడి దయ వల్లే ప్రాణాలతో బయటపడ్డాను. అప్పటి నుంచి కృష్ణుడి భక్తురాలిగా మారిపోయా' అని కాజల్ సదరు ప్రమాదం గురించి చెప్పుకొచ్చింది. 'ఇండియన్ 2' విషయానికొస్తే చాలా కష్టాలుపడి 2024లో థియేటర్లలో రిలీజైంది. నిర్మాతకు ఘోరమైన నష్టాలు మిగిల్చింది. దర్శకుడు శంకర్ కూడా దారుణమైన విమర్శలు ఎదుర్కొన్నారు. అప్పటినుంచి శంకర్ మరో కొత్త మూవీ చేయలేదు. ప్రస్తుతం 'ఇండియన్ 3' షూటింగ్ జరుగుతోంది. వచ్చే ఏడాది దీని రిలీజ్ ఉండే అవకాశముంది.

